ఆర్టికల్ 275-1, రూ 95 లక్షలు పసుపు యూనిట్లకు మంజూరు

గిరిజన రైతుల నుండి దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-సీతంపేట: ఐటిడిఏ పరిధిలో గల 20 సబ్ ప్లాన్ మండలాలలో ఉన్నటువంటి గిరిజన రైతులుకు పసుపు ప్రాసెసింగ్ యూనిట్లు మంజూరు కొరకు ఆర్టికల్ 275-1 నిధులు రూ 95 లక్షలతో 3రకాలు పసుపు తయారీ యూనిట్లు మంజూరుకు టెండర్లు త్వరలో నిర్వహించనున్నా మని ఐటీడీఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి పి వెంకట గణేష్ తెలిపారు. పసుపు మినీ బాయిలర్-80 యూనిట్లుగాను రూ 36 లక్షలు మరియు పసుపు సోలార్ డ్రైయ్యర్- 5 యూనిట్లకు గాను రూ 25 లక్షలు, పసుపు మినీ పాలిష్- 42 యూనిట్లకు గాను రూ 34 లక్షల రూపాయలు మొత్తం 95 లక్షలు ప్రభుత్వం గిరిజన రైతులు అభివృద్ధి కొరకు ఐటిడిఏ కి మంజూరు చేసిందని తెలిపారు. ఇప్పటివరకు గిరిజన రైతులు 3786 మంది, భూమి 6887 ఎకరాలు, పసుపు 9642 మెట్రిక్ టన్నులు పసుపును సేకరించడం జరిగింది అని తెలిపారు.

ప్రజా సమస్యలు పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యం : ఎమ్మెల్యే బోనెల

విశాలాంధ్ర-పార్వతీపురం : ప్రజలు విన్నవించుకున్న ప్రతి సమస్యను పరిష్కరించడానికి ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజలు అందించిన వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాలను ఆయన స్వీకరించారు. పార్వతీపురం నియోజకవర్గంలోని సీతానగరం, బలిజిపేట, పార్వతీపురం మండలాలతో పాటు పార్వతీపురం మున్సిపాలిటీకి చెందిన పలువురు ప్రజలు ఇళ్లస్థలాలు, భూసమస్యలు, పెన్షన్లు, హౌసింగ్ రుణాలు, సీఎం రిలీఫ్ ఫండ్, ఉద్యోగ అవకాశాలు, తదితరసమస్యలపై వినతులు అందించారు. వాటిని సంబంధిత శాఖల అధికారులకు తెలియజేసి పరిష్కారం చేయాలని తెలిపారు.

కళ్ళంలో రైతు ఆత్మహత్య

విశాలాంధ్ర - మక్కువ : మండలంలో మక్కువ మేజర్ పంచాయతీ పరిధిలోని గొర్లి వీధికి చెందిన గొర్లి లక్ష్మణరావు (55) అనే రైతు శుక్రవారం ఉదయం కళ్ళం వెళ్లి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈరోజు ఎప్పటిలాగే సువర్ణముఖి నది ఒడ్డున ఉన్న తన పొలానికి వెళ్లిన లక్ష్మణరావు అక్కడ కళ్ళంలో ఉన్న చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆవులను కట్టేందుకు వెళ్లిన కుమారుడు అనంత కుమార్ చెట్టుకు వేలాడిన తండ్రి మృతదేహాన్ని చూసి, కొన ఊపిరితో ఉన్నట్లు గమనించి అక్కడనుండి బయటకు తీసి చూసేసరికి తండ్రి మృతి చెందినట్లు గుర్తించి బోరున విలపించాడు. దీంతో ఇంటికి సమాచారం చేరడంతో భార్య సీతాలక్ష్మి భర్త శవం వద్ద రోదిస్తున్న తీరు చూపరుల హృదయాలను కలచివేసింది. ఘటనా స్థలానికి ఎస్ఐ వెంకటరమణ చేరుకున్నారు మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు రైతు ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. పోస్టుమార్టం నివేదిక అనంతరం పోలీసుల దర్యాప్తు వివరాలు తెలియనున్నాయి.

విద్యార్థుల ఆరోగ్యంపట్ల అశ్రద్ధ వద్దు

- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

- ఆర్వో ప్లాంట్లు అందుబాటులో ఉండాలి : జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : విద్యార్థుల ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చూపద్దని ,ప్రతి పాఠశాలలో ఆర్వో ప్లాంట్లు అందుబాటులో ఉండి విద్యార్థులకు త్రాగునీరు అందాలని, ముఖ్యంగా పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని జాయింట్ కలెక్టర్ ఇన్చార్జ్ ఐటీడీఏ పీవో యశ్వంత్ కుమార్ రెడ్డి సూచించారు. మండలంలోని డోకి శీల లో గల గిరిజన ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలను శుక్రవారం సందర్శించారు. ప్రభుత్వ సూచన మేరకు ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అపరిశుభ్రత వాతావరణం మూలంగా అధికంగా రోగాలు ప్రభలే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల వ్యక్తిగత జాగ్రత్త తీసుకోవాలని అన్నారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలని ముఖ్యంగా పౌష్టికాహారంతో పాటు తాగేందుకు ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ను అందుబాటులో ఉంచాలని అన్నారు. పరిసర ప్రాంతాలను పరిశీలించి ముఖ్యంగా ఆహారం, త్రాగునీరు కలుషితం కాకుండా చూడాలని సూచించారు. వాడుక నీరు నిల్వ ఉండకుండా కాలువల ద్వారా బయటకు

వెళ్లాలని, అలాగే వంటగది, విద్యార్థుల గదులు పరిశుభ్రంగా ఉండాలని గాలి నీరు వెలుతురు సక్రమంగా అందేలా చూడాలని వార్డెన్ రమేష్ కు సూచించారు. పాఠశాలకు సంబంధించి ఎటువంటి లోటుపాట్లు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఐటీడీఏ పీవో అన్నారు. విద్యార్థుల సంఖ్య సంతృప్తిదాయకంగా ఉందని అలాగే విద్యాబుద్ధులు సక్రమంగా అందుతున్నాయని పౌష్టికాహారం కూడా లోపం లేకుండా విద్యార్థులు తీసుకుంటున్నారని సంతృప్తి వ్యక్తం చేశారు. మరుగుదొడ్ల నిర్వహణ అందుబాటులోకి తీసుకురావాలని, అలాగే ప్రహరీ గోడ కూలిపోవడంతో నూతన ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

గిరిజన విద్యార్థుల ప్రాణాలకు రక్షణ కల్పించాలి

ఎఎన్ఎంలను నియమించాలి

విశాలాంధ్ర-బెలగాం : గిరిజన విద్యార్థుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని, మరణాల నివారణకు శాశ్వత పరిష్కారం చూపాలని పలువురు ప్రజా, గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట రిలే నిరాహారదీక్షలు ఐదో రోజు శుక్రవారం కొనసాగించారు. ఈ సందర్భంగా "మెడ పై ఉరితాళ్లు"వేసుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మృతి చెందిన గిరిజన విద్యార్థుల కుటుంబాలకు పరిహారం, ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే గిరిజన సంక్షేమ విద్యా సంస్థల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, సురక్షిత తాగునీరు, పౌష్టికాహారం అందించాలని డిమాండ్ చేశారు. గిరిజన మంత్రి చేసిన మొదటి సంతకం అమలు చేయాలని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో, వసతి గృహాల్లో ఎఎన్ఎంలను నియమించాలని డిమాండ్ చేశారు. గత వైసీపీ ప్రభుత్వం, ప్రస్తుత కూటమి ప్రభుత్వం గిరిజన విద్యార్థుల ప్రాణాలకు రక్షణ కల్పించడంలో నిర్లక్ష్యం గా, బాధ్యత లేకుండా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీక్షలలో గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్, సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మథావు, ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రవికుమార్, ఎపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఈవి నాయుడు, ఎఐవైఎఫ్ నాయకులు గోపినాయుడు, కిరణ్ కుమార్, పిడిఎస్ఓ రాష్ట్ర కమిటీ సభ్యులు పి. విశ్వనాద్, రైతు కూలీ సంఘం నాయకులు ఎం. భాస్కరరావు, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి. సంగం, గిరిజన సంక్షేమ సంఘం నాయకులు గణేష్, గిరిజన నిరుద్యోగ సంక్షేమ సంఘం నాయకులు గౌరీశ్వరి, జ్యోతి, సత్యవతి, సుశీల, సుభాషిణీ, ఎఐఎస్ఎఫ్ నాయకులు బుజ్జి, వికాస్, చరణ్ , పిడిఎస్ఓ జిల్లా అధ్యక్షులు కె. సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్ శ్రీనిధి ఎంపిక

విశాలాంధ్ర-కురుపాం : జిల్లా స్థాయిలో జరిగిన సైన్స్ సెమినార్‌లో స్థానిక ఏపీ మోడల్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న నెల్లి శ్రీనిధి ద్వితీయ స్థానంలో నిలిచి, రాష్ట్ర స్థాయిలో రేపు విజయవాడలో పాల్గొనేందుకు వెళుతున్న ప్రిన్సిపాల్ వి.రామలక్ష్మి తెలిపారు. ఈసందర్భంగా శ్రీనిధికి పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది శుభాభినందనలు తెలిపారు.

నూతనంగా చారిటీ అకౌంటెంట్ ఎం.బి.ఆర్ & అసోసియేషన్ ప్రారంభం

విశాలాంధ్ర - గుమ్మలక్ష్మీపురం : పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీ పురం మండల కేంద్రంలో బాలు క్రియేషన్ ఎదురుగా నూతనంగా ఏర్పాటుచేసిన చారిటీ అకౌంటెంట్ ఎం.బి.ఆర్ & అసోసియేషన్‌ను శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ & కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. ఇక్కడ అకౌంటింగ్, ఫుడ్ లైసెన్స్, జీఎస్టీ రిటర్న్స్, ఇన్కమ్ టాక్స్ రిటర్న్స్, జీఎస్టీ రిజిస్ట్రేషన్, కంపెనీ రిజిస్ట్రేషన్ తదితర సేవలందించడం జరుగుతుందని ఎమ్మెల్యేకి నిర్వాహకులు తెలిపారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు కద్రక మల్లేశ్వరరావు, ఏఎంసి వైస్ పర్సన్ కద్రక కళావతి, హరి మాస్టర్, దొరబాబు, మాన్మథ, జానకి తదితరులు ఉన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే బోనెల పంపిణీ

విశాలాంధ్ర-సీతానగరం : ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులును శుక్రవారం టిడిపి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే విజయ్‌చంద్ర చేతులమీదుగా లబ్ధిదారులకు అందజేశారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన వావిలవల్లి ఆదినారాయణ కుటుంబ సభ్యులకు 25వేల166 రూపాయల చెక్కును, కృష్ణరాయపురం గ్రామానికి చెందిన వాకాడ కౌశిక్ కుటుంబ సభ్యులకు 40వేల 114 రూపాయల చెక్కును ఎమ్మెల్యే విజయ్‌చంద్ర అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు ఆరోగ్య సమస్యలు ఎదురైతే వైద్యం చేయించుకోలేని పరిస్థితి ఉన్న వాళ్లకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బాధితులకు ఆర్థిక సహాయం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అందజేస్తున్నారని తెలిపారు. లబ్ధిదారులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవటంకోసం ఎమ్మెల్యే విజయ్ చంద్రని సహాయంకోసం అడిగితే, వెంటనే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని తెలిపారు. ఎమ్మెల్యే చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఎమ్మెల్యే విజయచంద్రకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులతో పాటు టిడిపి మండల కార్యదర్శిలు రౌతు వేణుగోపాల నాయుడు, బోను దేవిచంద్రమౌళి, డాక్టర్ భాను ప్రసాద్, సర్పంచి గునుపూరు అన్నంనాయుడు, సీతానగరం ఆనకట్టి చైర్మన్ వెంకట అప్పలనాయుడు టీడీపీ నాయకులు బోగి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నాం : మంత్రి సంధ్యారాణి

విశాలాంధ్ర-సాలూరు : వివిధ ఆశ్రమ,గురుకుల పాఠశాలలో చదువుకుంటూ అనారోగ్యంతో సాలూరు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను మంత్రి సంధ్యారాణి ఆసుపత్రికి వెళ్ళి వారి ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు పూర్తిగా కోలుకునే వరకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు.విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తనకు నివేదించాలని వైద్యులకు సూచించారు. ప్రస్తుతం అందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.పిహెచ్‌సి వైద్యుల సమ్మె వలన సాలూరు సిహెచ్‌సికి హాస్టల్ విద్యార్థులు వచ్చి చేరారని డాక్టర్లు వివరించారు.ఏ ఒక్క విద్యార్థికి తీవ్రమైన అనారోగ్యం లేదని తెలిపారు. పచ్చకామెర్లు, మలేరియా బాధిత విద్యార్థులకు తక్షణ వైద్యసాయం అందించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో చికిత్స 21మంది విద్యార్థులు చికిత్స పొందుతున్నా రని వారిలో ఇద్దరికి జాండీస్, ఒకరు మలేరియాతో బారిన పడ్డారని మిగిలిన వారంతా సాధారణ జ్వరం, అలసట వంటి తేలికపాటి సమస్యలతో బాధపడుతున్నారని వైద్యులు వెల్లడించారు. వారందరికీ మెరుగైన వైద్యం అందించాలని అలసత్వం వహించవద్దు అని వైద్యులకు సూచించారు. అదేవిధంగా హాస్టళ్లలో ఆహారం నాణ్యత, తాగునీరు పరిశుభ్రత, పాఠశాల పరిసరాలలో వ్యాధుల వ్యాప్తికి కారణమయ్యే అంశాలపై పూర్తిస్థాయి సమీక్ష చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రతీవిద్యార్థి ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమైనదని, త్వరగా కోలుకొని తిరిగి పాఠశాలకు క్షేమంగా చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సూపరెంటెంట్ డా.మీనాక్షి, డా.బవిరెడ్డి శ్యామ్యూల్, పట్టణ తెదేపా అధ్యక్షుడు నిమ్మాది చిట్టి,తదితరులు పాల్గొన్నారు.

పేరుకే జిల్లా ఆసుపత్రి సమస్యలతో రోగులు అవస్తలు

- జిజిహెచ్ సూపరిండెంట్ నిర్లక్ష్యం
- డ్రైవర్ హంకారంతో ఒకరు మృతి
- మృతుని కుటుంబ సభ్యుల మనోవేదన

విశాలాంధ్ర-పాడేరు : అల్లూరి జిల్లాలో జిజిహెచ్ ద్వారా గిరిజనులకు వైద్య సేవలు అందుబాటులోకి వచ్చిందని గిరిజన ప్రజానీకం ఎంతో సంబరపడ్డారు. కాని వారి సంబరాలు ఎంతోకాలం నిలబడలేదు. ఆశలు ఆవిరైపోతుంది కలలో కూడా హుహించి కూడా ఉండరేమో... జిజిహెచ్‌లో మొన్నటిలో వరుసగా జరుగుతున సంఘటనలతో రోగులు బెంబేలెత్తుకు పోతూ అవస్తలుపడుతు ఆసుపత్రికి రావాలంటే భయపడిన పరిస్థితి నెలకొంది. జిజిహెచ్ సూపరిండెంట్‌గా హేమలత దేవి బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి పెద్దగా ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు ఎక్కడిక్కడే స్తంభించిపోగా రోగులకు తరచూ విశాఖ కెజిహెచ్‌కి తరలిస్తున అంబులెన్స్ డ్రైవర్స్ కూడ రోగుల పట్ల హంకారం చూపడం రోగుల పట్ల దురుసుగా వ్యహరిస్తునట్లు ఆరోపణలు కూడా లేక పోలేదు. ఇందుకు ఉదాహరణ పాడేరుమండలం, వంట్ల మామిడి పంచాయతీ, చౌడుపల్లి గ్రామానికి చెందిన మాదెల రామ్మూర్తి మలేరియా రావడంతో అదికాస్తా టైపాయిడ్ ప్లేట్‌లెట్స్ పడిపోవడంతో సిరియస్ కావడంతో అర్జెంట్‌గా కెజిహెచ్‌కు తరలించాలని వైద్యులు రిఫరల్ చేయడంతో హుటాహుటిన తరలించే సమయంలో అంబులెన్స్ డ్రైవర్స్ స్పందించక పోవడమే కాకుండా వేరే పేసెంట్ కి తీసుకొని వెళ్తానని మీరు వేరే అంబులెన్స్ మీద రావాలని రచ్చ చేశాడు. సుమారు 1 గంట పాటు హై డ్రామా సాగింది ఇంతలో రావుకాలం వచ్చినట్లు ఏదో విధంగా తరలిస్తున్న క్రమంలో మార్గ మధ్యలో మృతి చెందాడు. దాంతో మృతుని కుటుంబ సభ్యులు సూపరిండెంట్ నిర్లక్ష్యం, డ్రైవర్ హంకారం వల్లే చనిపోయాడని కన్నీటి పర్యంతమయ్యారు. రామ్మూర్తి చావుకు వల్లె కారణమని ఆరోపిస్తున్నారు. ఇలా చెప్పుకొంటూ పోతే అనేక సమస్యలు తిష్ట వేసుకొని వున్న పట్టించుకోకుండా అధికార హంకారం ప్రదర్శిస్తూ రోగుల జీవితాలతో అతలాడుకొంటున్నారని పలువురు ఆరోపణలు చేస్తున్నారు. రామ్మూర్తి మృతికి కారకాలకు కటినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. జిజిహెచ్‌లో నెలకొన్న సంఘటనపై అధికారులు చర్యలు తీసుకొంటారో లేదో వేచి చూడాల్సిందే మరి.

బాణాసంచా విక్రయాలకు అనుమతులు తప్పనిసరి

కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు వెల్లడి

విశాలాంధ్ర - కొయ్యూరు : దీపావళి పండుగ నేపథ్యంలో భానా సంచ విక్రయాలకు పోలీసు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. అనుమతులు తీసుకోకుండా అక్రమంగా బాణాసంచా విక్రయాలకు పాల్పడి నట్లయితే అటువంటి వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీపావళి పండుగ నేపథ్యంలో భద్రతా దృశ్య ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలతో భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని వెల్లడించారు. బాణాసంచా విక్రయ దారులు ముందుగానే అనుమతులు తీసుకున్నట్లయితే ఎటువంటి ఇబ్బందులు చట్టపరంగా ఎదుర్కోకుండా విక్రయాలు జరుపుకునే వీలు ఉంటుందని సీఐ శ్రీనివాసరావు స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు.

సిమెంటు కాంక్రీట్‌తో రంగురాళ్ల క్వారీలు మూసివేత : డీఎఫ్ఓ

విశాలాంధ్ర-చింతపల్లి : చింతపల్లి డివిజన్ పరిధిలో ఉన్న రంగురాళ్ల క్వారీలన్నింటిని సిమెంట్ కాంక్రీట్‌తో మూసివేసేందుకు చర్యలు చేపట్టినట్లు చింతపల్లి డివిజనల్ అటవీ శాఖాధికారి వై.వి.నరసింహారావు అన్నారు. ఈమేరకు చింతపల్లి డివిజన్ పరిధిలోని పాత రంగురాళ్ల క్వారీ లన్నింటినీ సిమెంట్ కాంక్రీట్ తో మూసి వేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కాంక్రీట్ నిర్మాణం పనులు పైపైన సిమెంట్ కాంక్రీట్ వేయకుండా, సుమారు ఆరు అడుగుల లోతు నుంచి ఈ కాంక్రీట్ నిర్మాణ పనులు పటిష్టంగా చేపట్టామన్నారు. ఇందులో భాగంగా చింతపల్లి మండలం సత్యవరం ప్రాంతంలో ఉన్న క్వారీల మూసివేత పనులు సిమెంట్ కాంక్రీట్‌తో ప్రతిష్టంగా చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

ట్రాఫిక్ నియమాలు పాటించాలి : ఎస్ఐ

విశాలాంధ్ర -దుంబ్రిగుడ : రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాల నివారణకు తోడ్పాటునివ్వాలని ఎస్సై పాపినాయుడు సూచించారు. అరుకు పంచాయతీ కేంద్రంలో శుక్రవారం జరిగిన సంతలో గిరిజన యువత, ఆటో డ్రైవర్లుతో సమావేశమయ్యారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ట్రాఫిక్ నిభందనలన ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. వాహనదారులు డ్రైయింగ్ లైసెన్సులను తప్పక కలిగి ఉండాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆశ కార్యకర్త పోస్టులు నియామకాల్లో అవకతవకలు

ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడా రాధాకృష్ణ

విశాలాంధ్ర-పాడేరు : అల్లూరి జిల్లా వ్యాప్తంగా ఆశ కార్యకర్త పోస్టులు నియామకంలో తప్పుడు కమిటీ తీర్మానాలతో నియామకాలు జరిగిందనీ, తక్షణమే ఈ నియామకాలను రద్దు చేయాలని, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడా రాధాకృష్ణ వైద్య ఆరోగ్య శాఖ అధికార్లకు, జిల్లా కలెక్టర్‌కు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆశా కార్యకర్తల పోస్టుల నియామకంలో ఆయా పంచాయితీల సర్పంచ్, ఎంపీటీసీ, డాక్టర్లు కమిటీ తీర్మానాలను ఆమోదిస్తూ ఆశా కార్యకర్తల నియాకలు జరిగిందని, అది తప్పుడు కమిటీ తీర్మానాలని తక్షణమే రద్దు చేయాలి శుక్రవారం ఐటిడిఎలో జరిగిన గ్రీవెన్స్‌లో ట్రైనింగ్ కలెక్టర్‌కి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందని, అదేవిధంగా పెదబయలు మండలం గిన్నెలకోట పంచాయతీ చింతగరువు గ్రామానికి చెందిన వంతల సత్యవతిఏ ఎన్ ఎం శిక్షణ పూర్తి చేసి ఆశ కార్యకర్త పోస్టు దరఖాస్తు చేయగా క్వాలిపై అయిన ఆమెకు ఆశ కార్యకర్తగా నియమించకుండా వేరే వాళ్ళకి నియమించారని, అదేవిధంగా జీకే వీధి మండలం సీలేరు గ్రామంలో నిబంధనాలకు వ్యతిరేకంగా బీసీ మహిళకు కమిటీ తీర్మానాలు చేస్తూ ఆమెకే పోస్టు మంజూరు చేశారని, ఇంతకన్నా దుర్మార్గమైన చర్య ఇంకేం ఉంటుందని, ఆరోపించారు. అదేవిధంగా అనంతగిరి మండలం కరివేసి గ్రామంలో బోయిని గంగమ్మకు మరియు ఇంకో ఆమెకు ఊర్లోనే బ్రతకటం లేదని కమిటీ తీర్మానంతో వేరే వాళ్ళకి ఆశ పోస్టు నియమించారని, బోయిని గంగమ్మ ఊరిలోనే బ్రతుకుతుండగా ఊర్లో బ్రతకటం లేదని తీర్మానం చేయటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు, తప్పుడు కమిటీ తీర్మానాలతో ఆశ కార్యకర్తల పోస్టులు నియామకం పై తక్షణమే విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకొని కొత్త నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి వెంకట పడాల్, జె నాగేశ్వరరావు, కే.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

1/70 చట్టానికి తూట్లుపై ఎట్టకేలకు కదిలిన అధికారులు

- నిర్మాణాలు నిలుపుదల - వరుస కథనాలకు విశేష స్పందన

విశాలాంధ్ర-పాడేరు : అల్లూరి జిల్లా కేంద్రంలో రోజు రోజుకు 1/70 చట్టానికి విరుద్ధంగా గిరిజనేతరులు బినామీ పేర్లుతో నిర్మాణాలు చేస్తుంటే అరికట్టాల్సిన పీసా కమిటీ సభ్యులు కావచ్చు, లేదా అన్ని అధికారాలు ఉన్న రెవెన్యూ అధికార్లు కావచ్చు గిరిజనేతరులతో కుమ్మక్కై యదేచ్ఛగా నిర్మాణాలు చేస్తున్న పట్టించుకోకపోవడంతో మీడియా పత్రికల్లో వరుస కథనాలు వస్తున్న నేపథ్యంలో ఎట్టకేలకు స్పందించి 1/70 చట్టానికి విరుద్ధంగా గిరిజనేతరులు బినామీ పేర్లుతో నిర్మాణాలు చేస్తున్న భూముల పై రెవిన్యూ అధికారులు హుటాహుటిన వెళ్ళి పనులు నిలిపేశారు. కొంత వాగ్వివాదం జరిగినా స్థలానికి సంబంధించి పత్రాలు తేవాలని హుకుం జారిచేయడంతో మిలిమిసాలులెక్కించిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు చేపడుతున్న బినామీ గిరిజనేతరులపై ఎస్టీఆర్ కేసులు నమోదు చేయాలని పలు గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అధికారులు నోటీసులు ఇచ్చి ఆ ప్రాంతంలో బోర్డులు పెట్టినంత మాత్రాన కబ్జాలు ఆగిపోవని దీనికి శాశ్వతమైన పరిష్కారం అధికారులు ఆలోచించాలని పలు గిరిజన సంఘాలు గిరిజన మేధావులు గిరిజనులు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు. ఆ దిశగా అధికారులు అడుగులు వేస్తారో లేదో వేచి చూద్దాం మరి.

బాణాసంచా విక్రయాల్లో విధిగా నిబంధనలు పాటించాలి

- విక్రయాల చెంత తప్పనిసరి జాగ్రత్తలు తీసుకోవాలి - సర్కిల్ ఇన్స్పెక్టర్ వినోద్‌బాబు

విశాలాంధ్ర-చింతపల్లి : దీపావళి పండుగ సందర్భంగా బాణాసంచా విక్రయం కోసం అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని చింతపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ యం వినోద్ బాబు అన్నారు. పోలీసు అనుమతులు లేకుండా అక్రమంగా బాణాసంచా విక్రయాలు జరిపితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజల భద్రత దృశ్య ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలతో విధిగా భద్రత ప్రమాణాలు పాటించాలని సూచించారు. బాణాసంచా అమ్మకం దారులు ముందుగానే అనుమతులు పొందడం ద్వారా ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చట్టబద్ధంగా విక్రయాలు జరపాలని, అదే క్రమంలో విక్రయాలు జరిపే చోట నిబంధనలను అనుసరించి జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

అల్లూరి కలెక్టర్‌కి దక్కిన ప్రజా సేవలో అగ్రగామి 'అధికార కర్మయోగి' అవార్డు

భారత రాష్ట్రపతి చేతులమీదుగా ఎ.ఎస్.దినేష్‌కుమార్‌కు ప్రతిష్టాత్మక పురస్కారం

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : ప్రజా సేవలో అంకితభావం, పరిపాలనలో పారదర్శకత, ఆవిష్కరణాత్మక కార్యక్రమాల అమలు ద్వారా ఆదర్శంగా నిలుస్తున్న అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ కి విశిష్ట గౌరవం దక్కింది. భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అందజేయబడే అధికార కర్మయోగి ఉత్తమ ప్రదర్శన అవార్డు' కి ఎంపిక కావడం జిల్లా వాసుల గర్వకారణం. జిల్లా పరిపాలనలో పలు విభాగాల్లో దినేష్ కుమార్ చేపట్టిన వినూత్న చర్యలు, ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో పాలన, విద్యా-ఆరోగ్య రంగాల బలోపేతం, పర్యావరణ పరిరక్షణ, పౌరసౌకర్యాల అభివృద్ధి వంటి రంగాల్లో ఆయన చూపిన కృషి ప్రశంసనీయమని కేంద్ర ప్రభుత్వం గుర్తించింది.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : సీడీపీవో

విశాలాంధ్ర-జి.మాడుగుల : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సీడీపీవో కె.బాలచంద్ర మణి దేవి తెలిపారు. జి.మాడుగుల వెలుగు కార్యాలయంలో బాలికల హక్కుల పరిరక్షణ పై శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బాల్య వివాహాలు నిర్మూలనకు అందరూ కృషి చేయాలన్నారు. పిల్లలపై లైంగిక వేధింపులు అపాలన్నారు. బాల కార్మికులు, మానవ అక్రమ రవాణా, మాదక ద్రవ్యాలు, బాలల న్యాయ చట్టం, ఫోక్సో చట్టం, లేబర్ చట్టాలపై అవగాహన కల్పించారు. చట్టాలపై గ్రామాల్లో వెళ్లి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఎస్సై అప్పలరాజు, తహసీల్దార్ రాజ్ కుమార్, ఎస్సై షణ్ముఖరావు, అర్డబ్ల్యూఎస్ ఏఈ విజయ్ కుమార్, ఎంఈఓ-2 వెంకటరమణ మూర్తి, కూటమి నాయకులు సోమేలి చిట్టిబాబు, శ్రీనివాస్, చిన్నకొండబాబు, కొండలరావు, వెంకటరావు, పిన్నరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

భారీ అన్న సమారాధన

విశాలాంధ్ర-మోతుగూడెం : మోతుగూడెం గ్రామంలో లక్ష్మీ గణపతి ఆలయ ప్రాంగణంలో కనకదుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆలయ కమిటీ మరియు యువత ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం భారీ అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీలేరు కాంప్లెక్స్ ముఖ్య ఇంజనీర్ రాజారావు, ఎస్ ఈ చిన్న కామేశ్వరరావు, ఎస్ ఏ ఓ వరప్రసాద్, డి ఈ బాలకృష్ణ డిఈటి వరప్రసాద్,ఎంపీటీసీ వేగినారేశ్వరరావు, పాల్గొని ప్రారంభించారు. మోతుగూడెం మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

అయ్యా! మాకు దిక్కెవరు..?

విశాలాంధ్ర-దేవీపట్నం : అనగనగా పచ్చని కొండల మధ్య జల జల పారే గోదారమ్మ ఒడిలో సేదతీరిన గిరి పుత్రులం. కులాల మధ్య తారతమ్యం లేకుండా మతాలను పట్టించుకోకుండా కలసి మెలిసి తిరిగిన మమ్ము ట్రైబల్ నాన్ ట్రైబల్ పేరుతో విడతీసి పునరావాసం పేరుతో జిల్లా గానీ మండలం కానీ ప్రదేశానికి పునరావాసం పేరుతో సాగనంపారు. రంపచోడవరం, జగ్గంపేట ఎమ్మెల్యే లకు సూటి ప్రశ్న. మేము ఎవ్వరి ఫరిదిల్లోకి వస్తాం. పోలవరం వంటి జీవనదికి మా వంతు సహాయ సహకారం అనుకున్నామే తప్ప మా బ్రతుకులు ప్రశ్నర్థాకం అవుతాయని కలలో కూడా ఊహించలేదు. మాకు ఇద్దరు కలెక్టర్‌లు ఇద్దరు ఎమ్మెల్యేలు సమయానికి ఎవరికీ మా యోగ క్షేమాలు వారికి అవసరం లేదు. ఎందుకంటే మేము ఎవ్వరి ఫరిదిలోకి వస్తామో వారికే తెలియక అప్పుడప్పుడు సవతి ప్రేమను మాపై ఒకేసారి పుట్టుకు వస్తుంది. పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టులో దేవీపట్నం మండలంలో సుమారు 44 గ్రామాలు 15000 వేల కుటుంబాలు ముంపునకు గురి కావటంతో 18గ్రామాల్లో ఉన్నటువంటి గిరిజనేతరులను సుమారు 4000వేల మందిని గోకవరం మండలంలోగల కృష్ణునిపాలెం పంచాయితీలో రాజుపాలెం దగ్గర పునరావాసం కల్పించారు. 2020లో బ్యాక్ వాటర్ ద్వారా నిర్వాసితులు స్వయంగా గ్రామాలను ఖాళీ చేసి అసంపూర్ణంగా వున్నా పునరావాస కాలనీల్లో వారికీ చేటాయించిన నివాసాలకు చేరుకున్నారు. అయితే నాటి వైసీపీ ప్రభుత్వంలో కాంట్రాక్టర్లు నామ మాత్రంగా 26కాలమ్స్ వున్నా ఆర్డర్ ప్రకారం నిర్మించకుండా 14లేదా 15 కాలమ్స్‌లో నిర్మించి చేతులు దులుపుకున్నారు. వాటర్ ట్యాంక్ విషయానికి వస్తే ప్రభుత్వంలో ఎంపీ నిధుల నుంచి సత్యసాయి తాగునీరు ట్యాంక్ నిర్మించారు. అదేమిటో కానీ ఒకరోజు వస్తే 10రోజులు రాదు. ఈ పది రోజులు ఈరోజు, రేపు అంటూ ఎదురు చేసిదాల్సిన పరిస్థితి. గత వైసీపీ ప్రభుత్వంలో హయాంలో పంచాయితీ నిధులను పక్కదారి పట్టించిన విషయం అందరికి తెలిసిందే..2020నుంచి 2024 ఎన్నికల వరకు మనం ఎక్కడ చూసినా ఏపంచాయితీని వెతికిన పారిశుధ్యం ఎక్కడ కనిపించలేదు. అడిగితే నిధులు లేవు అనే సాకు అడిగిన వాళ్లపై కేసులు పెడతారనే భయం.కొందర్లో భయ బ్రాంతులను చేసింది. ఎన్నికల తర్వాత నూతనంగా ఏర్పడ్డ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్రం అంతటా ఒకేరోజు గ్రామసభలు నిర్వహించి పంచాయితీ పరిస్థితులు తెలుసుకుంటూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి, పంచాయితీ రాజ్ శాఖ మంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ పార్టీల అతీతంగా రాష్ట్రం అంతటా వున్నా సర్పంచులకు నిధులు విడుదల చేయటం జరిగింది. కానీ కృష్ణునిపాలెం పునరావాస కాలనిలోగల ఆరు పంచాయతీ గిరిజనేతరులకు అధికారం వచ్చిన గడిచిన కాలంలో ఒక్కరోజు కూడా శానిటైజేషన్ కానీ పారిశుధ్యం కానీ,బీచింగ్ చల్లటం కానీ జరగలేదు. ఎక్కడికక్కడ డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవటం వలన దోమలు విపరీతంగా పెరిగిపోయాయి. విషజ్వరాలు వ్యాపిస్తున్నాయి. కాలనీలో వున్నా వాటర్ ట్యాంక్‌లను శుభ్రపరిచి రెండు మూడు సంవత్సరాలు కావస్తుంది. దయచేసి కాలనీని పట్టించుకోండి. బ్లూ ప్రింట్లో ఉన్నటువంటి సబ్ హెల్త్ సెంటర్ ని చూపించారు. కానీ భవనం ఎక్కడ కనిపించట్లేదు.స్టాఫ్ ని నియమించలేదు.పరిస్థితి ఎలా వుంది అంటే ఆరోగ్య రీత్యా అర్థ రాత్రి అవ్వండి అపరాత్రి అవ్వనివ్వండి గోకవరం వెళ్లాల్సి అవసరం వస్తుంది. అలా అని హాస్పటల్‌కు వెళ్ళటానికి వాహనాలు లేక అంబులెన్సులు సమయానికి రాకపోవటం వలన చాలా ఇబ్బందులు పడుతున్నారు. దయచేసి ఒక్కసారి కాలనీని విజిట్ చేసి మౌలిక సదుపాయాలకు చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాము.

కూటమి ప్రభుత్వంలో గిరిజన నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులకు తీరని అన్యాయం

గిరిజన అభ్యర్థుల ఉపాధి అవకాశాలను నీరు గారుస్తున్న కూటమి ప్రభుత్వం
జడ్పిటిసి బాలయ్య, ఎంపీపీ అనూష దేవి

విశాలాంధ్ర-చింతపల్లి : మెగా డిఎస్‌సి పేరుతో కూటమి ప్రభుత్వం గిరిజన నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులకు తీరని అన్యాయం చేసిందనీ జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, ఎంపీపీ కోరాబు అనూష దేవిలు అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ మెగా డీఎస్సీలో గిరిజన నిరుద్యోగ అభ్యర్థులకు అన్యాయం జరగదని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చిన గిరిజన సంక్షేమ మంత్రి, గిరిజన నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులకు ఏమి సమాధానం చెబుతారనీ వారు నిలదీశారు. గతంలో గిరిజన సంక్షేమ శాఖలోనీ ఉపాధ్యాయ ఖాళీలన్నీ ఆయా ఐటిడిఎల పరిధిలోని ప్రాజెక్ట్ అధికారులు సమక్షంలోనే రిక్రూట్మెంట్ జరిగేదనీ, ఇప్పుడు మాత్రం గిరిజన సంక్షేమ శాఖ లోని ఖాళీలు డిఎస్సి లో కలపడం అన్యాయమన్నారు. దీనికి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి వత్తాసు పలకడం దారుణమన్నారు. గిరిజన ప్రతినిధిగా గిరిజన ప్రాంతాల్లో సమస్యలు అధిష్టానం దృష్టిలో పెట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేయవలసిన మంత్రి ఆదిశగా ఆలోచన చేయకపోవడం బాధాకరం అన్నారు.గిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమ పాఠశాలలో ఖాళీలు కూడా గిరిజనేతర అభ్యర్థులతో నింపడాన్ని తీవ్రంగా ఖండిస్తూన్నామన్నారు.ఈ చర్యల వల్ల గిరిజన నిరుద్యోగ అభ్యర్థులు చాలా నష్ట పోయారనీ ఆవేదన వ్యక్తం చేశారు.నాన్ లోకల్ అభ్యర్థులను కూడా ఆశ్రమ, జీపిఎస్ పాఠశాలలో నియమించడాన్ని ఈ సందర్భంగా వారు తప్పు పట్టారు. గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులు ఆయా ఐటిడిఎ పరిధిలోనే పనిచేయాలని బదిలీలు కూడా ఆయా ఐటిడిఎల పరిధిలోనే జరుగుతాయనీ, మైదాన ప్రాంతాలకు వెళ్ళే అవకాశం ఉండదన్నారు.దీనిని ఆసరాగా తీసుకుని కొంతమంది నూతన ఉపాధ్యాయులు ఎంతోకొంత ఇచ్చి వాలెంటరీలను పెట్టుకోడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అదే జరిగితే సంబంధించిన మండల విద్యాశాఖ అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారులు బాధ్యత వహించవలసి వస్తుందనీ ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. గిరిజన ప్రాంతంలో నియమించిన ఉపాధ్యాయులు స్థానికంగా నివాసముండి విధులు సక్రమంగా నిర్వహించి గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలన్నారు. గిరిజన నిరుద్యోగ యువతకు ఎటువంటి ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందుల్లో ఉన్నారనీ, ఉన్న చిన్న పాటి అవకాశాలు కూడా వారికి దక్కకుండా పాలకులు వ్యవహరిస్తున్న తీరు ఆవేదన కలిగిస్తుంది అన్నారు. అందులో భాగంగానే కాఫీలు విరివిగా పండే గిరిజన ప్రాంతంలో కాఫీ ప్రోసెసింగ్ యూనిట్ పెట్టవలసింది పోయి మైదాన ప్రాంతమైన మాకవరపాలెం మండలం శెట్టి పాలెంలో పెట్టాలని ప్రయత్నించడం ఈ ప్రాంతీయుల ఉపాధి అవకాశాలపై నీళ్ల చల్లడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇది కూటమి ప్రభుత్వం కుట్రలో భాగంగానే భావిస్తున్నామన్నారు.ఎన్నికల ముందు జిఒ నెంబరు మూడు బదులు ప్రత్యామ్నాయ జిఒ తీసుకు వచ్చి గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగ ఖాళీలన్నీ గిరిజన నిరుద్యోగ యువతకే ఇస్తామని చెప్పి తీరా చూస్తే గిరిజన యువత మెండి చేయి చూపారనీ మండిపడ్డారు. కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ గిరిజన ప్రాంతాల్లో నిర్మిస్తే నిరుద్యోగ యువతకు కొంతైనా ఉపాధి అవకాశాలు లభించే వని, అది కూడా దక్కకుండా కూటమి ప్రభుత్వం కుయుక్తులు పన్నిందని దుయ్యబట్టారు. గిరిజనులపై ప్రభుత్వాలు చేసే కుట్రలను తిప్పి కొట్టవలసిన సమయం ఆసన్నమైందనీ దీనికి గిరిజన మేధావులు ,నిరుద్యోగులు, ఉద్యోగులు ఉపాధ్యాయులు, రాజకీయ నాయకులు, ఒక వేదిక పైకి వచ్చి ఒకే ఎజెండాతో గిరిజన చట్టాలు, హక్కులు కోసం పోరాడాలనీ ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.

సేవా పథకాన్ని ఆటో డ్రైవర్లందరికీ వర్తింపచేయాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆటో డ్రైవర్ల సేవా పథకాన్ని అర్హత కలిగిన ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ కు అందజేయాలని కోరుతూ శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట అర్హత కలిగిన ఆటో డ్రైవర్లు నిరసన వ్యక్తం చేసి అనంతరం కలెక్టర్ కార్యాలయం పరిపాలనాధికారి చిన్నారావుకి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై మన్మథరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 11లక్షల మంది ఆటో డ్రైవర్లు ఉండగా కేవలం 2లక్షల 96 వేల మందికి మాత్రమే ఆటో డ్రైవర్ల సేవా పథకం ద్వారా నగదు సహాయం అందించారని, మిగిలిన వారందరికీ రకరకాల కారణాలు చూపించి ఈ పథకానికి దూరం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉండాలని ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మిగిలిపోయిన వారందరికీ కూడా నగదు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఉచిత బస్సు పథకం వలన సర్వీసులు కోల్పోయి ఆదాయాలు రాక తీవ్ర ఇబ్బందుల్లో ఆటో కార్మికులు ఉన్నారని ప్రభుత్వం ఇచ్చిన అతి తక్కువ సహాయం కూడా పూర్తిస్థాయిలో అందించక పోవడం విచారకరమని అన్నారు.ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు వేసి సమగ్రమైన పరిశీలన చేసి ఆటో డ్రైవర్ల అందరికీ సంక్షేమ పథకాలు అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. చిరు ఉద్యోగులైన అంగన్వాడీ, ఆశ, ఐకెపి తదితర ప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్న వారి కుటుంబాలకు కూడా ఈ పథకాన్ని వర్తింప చేయక పోవడం దుర్మార్గమని, ఇలాంటి సాంకేతిక కారణాలన్నింటినీ తొలగించి తక్షణమే ఆటో కార్మికులందరికీ ఆటో కార్మికుల సేవా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బి.వి.రమణ, కోశాధికారి గొర్లి వెంకటరమణ, ఉపాధ్యక్షులు రెడ్డి వేణు,ఆటో కార్మిక సంఘం నాయకులు బి.సూరిబాబు, బి.రామారావు, సంచాన ఉమామహేశ్వర రావు పాల్గొన్నారు.

ఖాళీ కుర్చీలతో దర్శనమిస్తున్న ఎంపిడిఓ కార్యాలయం



విశాలాంధ్ర-మారేడుమిల్లి : ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండవలసిన అధికారులు ఇష్టారాజ్య వ్యవహారంగా మారేడుమిల్లి మండల అభివృద్ధి అధికారి తీరు ఉండడంపై మండలంలోని ప్రజలు తీవ్ర ఆగ్రహం వెళ్లగక్కుతున్నారు.మండల అభివృద్ధి అధికారిగా బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి నేటి వరకు కార్యాలయంలో అడప దడపాగా హాజరు కావడంపై ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.12 పంచాయతీలకు మండల ప్రధాన కేంద్రంగా ఉన్న మారేడుమిల్లిలో పరిస్థితి ఇలా ఉంటే మారుమూల ప్రాంతాల్లో పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించాల్సిన తీరు. రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి కుందాడ పంచాయతీ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో కూడా ఈ అధికారి గైర్హాజరుపై మండిపాటు పడిన విషయం తెలిసిందే అయినప్పటికీ మారని తీరు.మండలంలోని సుమారుగా 22 ప్రభుత్వ శాఖల సమన్వాయంతో ముందుకు వెళుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండవలసిన మండల అభివృద్ధి అధికారి విధులకు దుమ్మా కొడుతూ పరిపాలన గాలికి వదిలేయ్యటం, మారేడుమిల్లి పర్యాటక ప్రాంతం కావడంతో నిత్యం ప్రజల రద్దీ అధికంగా ఉంటుంది. అలాంటి ప్రాంతంలో ప్రజల ఆయురారోగ్యాలు అనునిత్యం పర్యవేక్షించాల్సిన మండల అభివృద్ధి అధికారి ప్రజల సేవలు గాలికి వదిలేసి తమకు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తూ విధులకు దుమ్మా కొడుతున్నారు. తమ కిందిస్థాయి అధికారులు పనితీరు పర్యవేక్షించాల్సిన డివిజన్, జిల్లా అధికారులు సైతం తమ కార్యాలయాలకు పరిమితం అవుతూ తూతూ మంత్రంగా పర్యవేక్షణలు జరుపుతూ పబ్బం గడుపుకుంటున్నారు. అసలే ఏజెన్సీ ప్రాంతం ఈ ప్రాంతంలో వర్షాకాలంలో మలేరియా,టైఫాయిడ్,డెంగ్యూ, వంటి రోగాలు నిత్యం ప్రబలుతుంటాయి. అలాంటి రోగాలను అరికట్టడానికి ఎంపీడీవో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి వారి పనితీరును, ప్రజలను సంరక్షించాల్సి ఉన్న అవేమీ పట్టనట్లు నా జీతం వచ్చిందా లేదా అనే తీరుగా వ్యవహరిస్తున్నారు. ఈయన తీరుపై పలు ఫిర్యాదులు ఉన్న ఉన్నత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు. ప్రభుత్వం మారిన పాలన మారలేదు అనే తీరుగా మండల అభివృద్ధి అధికారి తీరు ఉంది. ఈ విషయమై కార్యాలయ సిబ్బంది ఏపీఓకి అడుగగా ఎంపిడిఓ రాలేదు అంటూ సోఫీగా సమాధానం ఇచ్చారు. సెలవు ఏమైనా పెట్టారా అంటే లేదు అంటూ సమాధానం ఇచ్చారు. ఇప్పటికైనా ఈ అధికారిపై చర్యలు తీసుకుని ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రతి మూడు నెలలకు నట్టల నివారణ మందులు వేయాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : ప్రతి మూడు నెలలకు పశువులకు నట్టల నివారణ మందులు తప్పనిసరిగా ఉపయోగించాలని కృషి విజ్ఞాన కేంద్రం రస్తకుంటూబాయ్ శాస్త్రవేత్తలు అన్నారు. మండలం లోని గోపాల్ పురం గ్రామం సందర్శించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆవులలో మరియు జీవాలలో నట్టల నివారణ ప్రాముఖ్యత గురించి వివరంగా తెలిపారు. జీవాలలో సరైన శరీర బరువు పెరుగుదల రావడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. జీవాలలో ప్రతి మూడు నెలలకు ఒకసారి నట్టల నివారణ మందు వేసి నీలి నాలు నాలుక వ్యాధి మరియు పిపిఆర్‌టి కాలు సక్రమంగా చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కె.వికే శాస్త్రవేత్త డాక్టర్ అను జి పశుసంవర్ధక శాఖ అధికారులతోపాటు రైతుల యొక్క పశువుల శాలను పరిశీలించడం జరిగినది. ఈ కార్యక్రమంలో నర్సిపురం వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ జయ కిరణ్ పశుసంవర్ధక సహాయకులు గోపాలపురం నాయకులు సచివాలయం ఇబ్బందులు మరియు రైతులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ ప్రజాస్వామ్య రక్షణ

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : రాజ్యాంగ పరిరక్షణ ప్రజాస్వామ్య రక్షణ అని ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి మోదుగు వెంకన్నబాబు పేర్కొన్నారు. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై అక్టోబర్ 6న చెప్పు విసరడం చోటు చేసుకున్న ఘటన ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా జరిగిన ఈ చర్యను ఖండిస్తూ రాజ్యాంగ పరిరక్షణకు, న్యాయవ్యవస్థ గౌరవానికి బలమైన మద్దతు తెలుపుతూ శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీలు, ధర్నాలు చేపట్టారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వి నతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం ప్రజాస్వామ్యానికి ప్రమాదమని రాజ్యాంగం పట్ల గౌరవం ప్రతి పౌరుడి బాధ్యత" అని అన్నారు. వారు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం శాంతియుత మార్గంలో పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. బీఆర్ గవాయ్ దళిత వర్గానికి చెందిన వ్యక్తి కావడమే ఈ దురాగతానికి కారణమని ఇది కేవలం వ్యక్తిపై దాడి కాదు, రాజ్యాంగంపై దాడి" అని వ్యాఖ్యానించారు. అలాగే, "కోర్టులో జరిగిన దాడి చట్టానికి అవమానం. ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచే చర్యలపై దేశవ్యాప్తంగా చైతన్యం రావాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో బింగి విష్ణుమూర్తి, గద్దం వెంకటేశ్వర్లు, గద్దం కృపారావు, మోదుగు నాగేశ్వరరావు, గద్దం సుధాకర్ , ములకలపల్లి సంధిపాము ఉషారాణి, ములకలపల్లి వెంకటమ్మ, గద్దం నాగమణి, గద్దం కుసుమ, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణం పూర్తి

ఎమ్మెల్యేకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు

విశాలాంధ్ర - పార్వతీపురం : సీతానగరం మండలంలోని సుమిత్రాపురం, పార్వతీపురం మండలంలోని వల్లరిగుడబ గ్రామాల మధ్య రైతులకు, ప్రజలకు, మహిళలకు ఎంతో ఉపయోగకరమైన సుమిత్రాపురం-వల్లరిగుడ బిటిరోడ్డు నిర్మాణం గతరెండు రోజులుగా పూర్తికావడంతో శుక్రవారం ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపామని సీతానగరం మండల టిడిపి ప్రధాన కార్యదర్శి రౌతు వేణుగోపాలనాయుడు తెలిపారు. సీతానగరం మండలంలో తమ గ్రామాలతోపాటు నిడగల్లు జగన్నాథపురం గ్రామాలకు కూడా బీటీ రోడ్డు నిర్మాణం పూర్తిచేయడం ఆయా గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొందన్నారు. దీపావళి సందర్భంగా ఇటువంటి మంచి కార్యక్రమాన్ని చేపట్టడంతో ఎమ్మెల్యేకు ఎంతో రుణపడి ఉంటామని ఆయన వారందరి తరపున తెలిపారు. గత 50ఏళ్ల కాలమునుండి జరగని ఈరోడ్డు పనులను ఎమ్మెల్యే విజయ్ చంద్ర చొరవతో సాధ్యమైందన్నారు. సీతానగరం మండల టిడిపి నాయకులు తరఫున, ఆయా గ్రామాల ప్రజల తరఫున ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేస్తూ త్వరలో ఈరెండు రోడ్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

12 మంది బాలికలను డిశ్చార్జ్ చేశాం

డిసిహెచ్ఎస్ డాక్టర్ నాగభూషణరావు

విశాలాంధ్ర- పార్వతీపురం : జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 37 మంది విద్యార్థులలో 12మంది విద్యార్థులను శుక్రవారంనాడు వారిఇళ్లకు పంపించడం జరుగుతుందని డిసిహెచ్ఎస్ డాక్టర్ నాగభూషణరావు, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంటు డాక్టర్ నాగశివజ్యోతిలు తెలిపారు. జిల్లా కేంద్రంలో చికిత్స పొందుతున్న పలువురు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై శాసనమండలి ప్రతిపక్ష నేత మాజీమంత్రి బొత్స సత్యనారాయణ, వైయస్సార్సీపి నేతలు పరామర్శ అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.విశాఖ కెజిహెచ్ నుండి సీరంబిలిరుబిన్ ఐదుగ్రాముల పచ్చకామెర్లతో పంపిస్తున్న విద్యార్థులను పార్వతీపురం ఆసుపత్రిలోఉంచి మెరుగైన చికిత్సను అందజేసి సీరంబిలిరుబిన్ రెండుగ్రాములకు చేరిన అనంతరం వారి ఇళ్లకు పంపిస్తున్నామని తెలిపారు. కురుపాం గురుకులంలో జరిగిన సంఘటనలు తర్వాత వివిధప్రాంతాల నుండిగురుకుల, వసతిగృహ, ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు చిన్న జ్వరాలు వచ్చిన వెంటనే ఆసుపత్రులకు చికిత్సకోసం చేరుతున్నారని తెలిపారు. ఆసుపత్రిలో 24గంటలపాటు వైద్య బృందం అందుబాటులో ఉండి వైద్య సేవలు అందజేస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు, సూచనలు మేరకు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ విద్యార్థులకు వైద్య సేవలు అందజేస్తున్నట్లు తెలిపారు.

చిరుధాన్యాలు వినియోగం ఆరోగ్యానికి ఎంతో మేలు

గృహ విజ్ఞాన విభాగ శాస్త్రవేత్త ఉమా జ్యోతి

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండలంలోని పెద మేరంగి పంచాయితీ కేంద్రంలో శుక్రవారం కృషి విజ్ఞాన కేంద్ర రస్తా కుంటుభాయి గృహ విజ్ఞాన విభాగ శాస్త్రవేత్త ఉమాజ్యోతి ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి పరిశీలనా కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని మహిళలు, మహిళా రైతులతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శాస్త్రవేత్త ఉమా జ్యోతి చిరుధాన్యాల వినియోగించడం వలన కలిగే ప్రయోజనాల గురించి తెలియజేస్తూ... జొన్న రవ్వను అల్పాహారంగా ఉపయోగించడం వలన డయాబెటిస్ (షుగర్) వ్యాధిగ్రస్తులు తమ యొక్క దయబేటీస్ (సుగర్ లెవెల్స్) స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవచ్చని ఆమె తెలియజేశారు. అదేవిధంగా జీర్ణ కోస సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులు ఉపయోగించుకున్నట్లయితే తమ జీర్ణ కోస సంబంధిత సమస్య నుంచి బయటపడడమే కాకుండా ఆరోగ్యవంతమైన జీవనశైలిని పొందవచ్చని ఆమె అన్నారు. హృద్రోగ (గుండె) సమస్యలతో బాధపడేవారు ఈ జొన్న రవ్వను అల్పాహారంగా తీసుకున్నట్లయితే సమస్య భారి నుండి కాపాడకోవడమే కాకుండా తమ ఆరోగ్యాన్ని తామే మెరుగు పరుచుకొనే స్థితికి చేరుకుంటారని ఆమె అన్నారు. అంతే కాకుండా ఈచిరుధాన్యాలను ప్రథమ ఆహారంగానే కాకుండా చిన్నారులకు ఇచ్చే తినుబండారాలుగా తయారుచేసి ఇవ్వడం వలన కూడా వారి యొక్క ఆరోగ్యం మరింత మెరుగవుతుందని ఆమె అన్నారు. ఈ చిరుధాన్యాలను వినియోగించడం వలన మహిళలు ఆర్థికంగా ఉపాధి పొంది తమ జీవన శైలిని మెరుగుపర్చుకోవచ్చని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు మహిళా రైతులు పాల్గొన్నారు.

శక్తి టీంల అవగాహన

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి మాధవ్ రెడ్డి ఉత్తర్వుల ప్రకారం పార్వతీపురం సబ్ డివిజన్ ఎఎస్పీ అంకిత సురాన ఆదేశాల మేరకు పార్వతీపురం శక్తి టీమ్స్, పోలీస్ అధికారులు, సిబ్బంది శుక్రవారం పార్వతీపురంలో వున్నటువంటి భాస్కర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, బైపాస్ కాలనీలో గల ఎంఈపి స్కూల్, సెంట్ పీటర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ అలాగే పార్వతీపురం పట్టణ పరిధిలో ఉన్న విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ఈగిల్ మరియు బాల్య వివాహాలు, డయల్ 112 సేవలపై అవగాహన కల్పించారు. జిల్లాలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి శక్తి టీం ఆధునిక సాంకేతికతను వినియోగిస్తోందని తెలియచేస్తూ ప్రతి ఒక్క విద్యార్థిని తన యొక్క మొబైల్ ఫోన్లో శక్తి యాప్ రిజిస్ట్రేషన్ చేసుకుని అందులో ఉండే 11 ఫ్యూచర్స్ పై అవగాహన చేసుకుని ఆపద సమయంలో శక్తి యాప్ ఎలా వినియోగించుకోవాలో వారికి అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పార్వతీపురం శక్తి టీం 1 ఇంచార్జ్ మరియు ఎఎస్ఐ లెంక శ్రీనివాసరావు (1154), హెడ్ కానిస్టేబుల్ యు. గురుమూర్తి, శక్తి టీం 1 పాల్గొన్నారు.

బహుళ ప్రయోజక భవనాన్ని సద్వినియోగం చేసుకోండి

లమ్మసింగి సర్పంచ్ శాంతకుమారి, ఎంపీటీసీ నాగమణి

విశాలాంధ్ర-చింతపల్లి : బహుళ ప్రయోజక భవనం (మల్టీపర్పస్ భవంతి)ను సద్వినియోగం చేసుకోవాలని లంబసింగి సర్పంచ్ కొర్ర శాంత కుమారి, ఎంపీటీసీ రావుల నాగమణి అన్నారు. పంచాయతీ పరిధిలోని రాజబంద గ్రామంలో పీఎం జన్మన్ పథకం ద్వారా 60లక్షలు రూపాయల నిధులతో నిర్మించిన బహుళ ప్రయోజక (మల్టీ పర్పస్ బిల్డింగ్) భవనాన్ని మాజీ సర్పంచ్ రఘునాథ్, మాజీ ఎంపీటీసీ దేపూరి తిరుమల గిరిబాబు, పీసా కమిటీ చైర్మన్ సరమండ నాగరాజులతో కలసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ భవనంలో అంగన్వాడీ కేంద్రం, ఆరోగ్య కేంద్రం తోపాటు సామాజిక భవనాలు అందుబాటులో ఉంటాయన్నారు. వీటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ పంచాయతీ కార్యదర్శి అప్పలరాజు, ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ గౌరీ, హెల్త్ విజిటర్ లక్ష్మి, ఏఎన్ఎం కన్నయ్యమ్మ, అంగన్వాడీ కార్యకర్త వరహాలమ్మ, లోవరాజు, నూకరాజు, కళ్యాణ్, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

చట్టాన్ని మరచి గిరిజనేతరులకు అధికారులు కొమ్ము కాయడమా..?

- విశాలాంధ్ర వార్తకు స్పందన
- అల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సుర్ల అప్పారావు

విశాలాంధ్ర-పాడేరు : ఐదవ షెడ్యూల్ గిరిజన ప్రాంతాల్లో 1/70 చట్టం గిరిజనులకు గుండె కాయ లాంటి చట్టం, అటువంటి చట్టాన్నీ కాపాడాల్సిన ప్రభుత్వ అధికారులు గిరిజనేతరులు పంచన చేరి వారిస్తున ముష్టి కాసులకు కాకుర్తీ పడి గిరిజనేతరులు బినామీ పేర్లతో నిర్మాణాలు చేపట్టిన చూసి చూడనట్లు వ్యహరిస్తూ.. నిర్మాణాలు యదేచ్చగా జరుగుతున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యహరిస్తూ కొమ్ముకయడం ఎంతవరకు సమంజసమని,అల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సుర్ల అప్పారావు అధికార్లకు ప్రశ్నించారు. మీడియాతో మాట్లాడుతూ పాడేరు మండల కేంద్రంలో అంబేత్కర్ కూడలి సమీపంలో హై బుజ్జి అనే గిరిజనేతరుడు బినామీ పేర్లతో వ్యాపార సముదాయ నిర్మాణాలు గత మూడు రోజుల నుండి చేస్తున్న అదే మార్గాన అధికార్లు నిత్యం రాకపోకలు సాగిస్తున్నారనీ అయిన ఆ నిర్మాణాలు చేస్తుంటే కనబడక పోవడం ఏమిటని ఎక్కడో లోపల నిర్మాణం జరుగుతుందంటే కనబడలేదంటే నమ్మ శక్యంగా ఉంటుందని, ఇది రోడ్ కి అనుకుని ఉన్న స్థలమని పాదచారుల సైతం కనబడుతుంటే అధికార్లకు కనబడకపోవడం లేదా అని ప్రశ్నించారు. దీనిబట్టి ఎంతకు అమ్ముడు పోయారో అర్థం అవుతుందని అన్నారు. నిర్మాణం జరుగుతుందంటే మేము వెళ్ళే సరికి హై బుజ్జి అక్కడ నుండి నెమ్మదిగా జారుకొన్నారని అన్నారు. వార్త కథనాలు వస్తున్న రెవిన్యూ అధికారులు స్పందించక పోవడమే ఇందుకు నిదర్శనమన్నారు. ఇప్పటికైన రెవిన్యూ అధికారులు స్పందించి సత్వర చర్యలు తీసుకోని హై బుజ్జి అనే గిరిజనేతరుడు బినామీ పేర్లతో నిర్మాణాలు చేస్తున్న వ్యాపార సముదాయాన్ని శాశ్వతంగా నిలుపుదల చేయాలని అధికార్లకు కోరుతూనామని అన్నారు. లేదంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ప్రభుత్వం నిర్లక్ష్యం విద్యార్థుల పాలిట శాపం : ఎమ్మెల్సీ బొత్స

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : ప్రభుత్వం నిర్లక్ష్యం ఇద్దరి గిరిజన విద్యార్థుల మరణాలకు శాపంగా మారిందని ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అన్నారు. కురుపాం మండలం గందు సూర గ్రామంలో తోయక కల్పన, పువ్వల అంజలి విద్యార్థుల మృతుల కుటుంబాలకు ఐదు లక్షలు చొప్పున నష్టపరిహారం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇద్దరు విద్యార్థులు అనారోగ్యంతో చనిపోతే ప్రభుత్వం తమకేమీ పట్టనట్టుగా వ్యవహరించడం విచారకరం అన్నారు. నేటికీ మంత్రులు పరామర్శకు కుపరామర్శకు రాకపోవడం కూడా దారుణం అన్నారు. విద్యార్థుల ప్రాణాలకు రక్షణ లేదా అంటూ ప్రశ్నించారు. విద్యార్థుల మరణాలు తల్లిదండ్రులపై నెట్టడం దురదృష్టకరం అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.25 లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. జడ్పీ చైర్ పర్సన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఇద్దరు విద్యార్థులకు సకాలంలో వైద్యం అందక మరణానికి ప్రభుత్వం బాధ్యత అని అన్నారు. సకాలంలో వైద్యం అందని కారణంగానే, అధికారుల నిర్లక్ష్యం విద్యార్థుల మరణానికి స్పష్టంగా కనిపిస్తుంది అన్నారు. సాలూరు మాజీ ఎమ్మెల్యే రాజన్న దొర మాట్లాడుతూ పసర ముందు వాడి విద్యార్థులు చనిపోయారు అనడం సిద్ధిపేసిద్ధిపేట అన్నారు. విద్యార్థుల ఆరోగ్య రక్షణ చర్యలు లేకపోవడంతో తరచూ విద్యార్థులు చనిపోతున్నారని మండిపడ్డారు. ఆరోగ్య కార్యకర్తల నియామకం విషయంలో గిరిజన మంత్రి తొలి సంతకం ఏమైందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సీఎం పాముల పుష్పశ్రీవాణి, పాలకొండ మాజీ ఎమ్మెల్యే కళావతి, వైసీపీ జిల్లా వైసీపీ జిల్లా శత్రుచర్ల పరీక్షిత్ రాజు, గుమ్మలక్ష్మీ పురం కురుపాం, జియమ్మ వలస మండలాల ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, జడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బాణాసంఎవ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి



విశాలాంధ్ర-ఎటపాక : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ చింతూరు అడిషనల్ ఎస్పీ , ఆదేశాల మేరకు ఎటపాక సర్కిల్ కూనవారము, విఆర్.పురం, ఎటపాక మండలాల పరిధిలో దీపావళి పండగ సందర్భంగా బాణాసంచా విక్రయం కోసం అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఎటపాక సీఐ యం. కన్నప్ప రాజు తెలిపారు. ఎవరైనా అక్రమంగా అనుమతులు లేకుండా బాణా విక్రయం జరిపితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా ప్రజలు భద్రత దృష్ట్యా ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. బాణాసంచా అమ్మకం దారులు ముందుగానే అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.

కాంట్రాక్ట్ కార్మికుల నిరసన

విశాలాంధ్ర-మోతుగూడెం : మోతుగూడెం ఏపీ జెన్కోవిద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీలేరు విద్యుత్ కాంప్లెక్స్ ముఖ్య ఇంజనీర్ రాజారావుకు వినతి పత్రం అందజేశారు. కాంట్రాక్ట్ కార్మికులను సంస్థలు విలీనం చేస్తూ నేరుగా జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ప్రెసిడెంట్. ప్రేమ్ సన్ బ్రాంచ్ సెక్రటరీ వేపకాయల శ్రీను, సిఐటియు నాయకులు దేవుడు, కార్యవర్గ సభ్యులు సన్యాసిరావు, రాజేష్, గంగయ్య మహేష్, తదితరులు పాల్గొన్నారు.

పోషక విలువలపై అవగాహన

విశాలాంధ్ర-వై.రామవరం : జాతీయ పరిశోధన వ్యవసాయ సంస్థ రాజమండ్రి ఆద్వర్యంలో శుక్రవారం యర్రంరెడ్డిపాలెం పంచాయితీ నువ్వుగంటిపాలెంలో గిరిజన ఉపప్రాణాలిక అవగాహన సమావేశం నిర్వహించారు. డా.సుమన్ కళ్యాణి గిరిజన మహిళలకు పోషక లోపాలు, సమతుల్య ఆహారం తీసుకోవడంలో మెలవలు పై సూచనలు చేశారు. అనంతరం రూ 1500 విలువ చేసే 50 పోషకాహార కిట్లు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో డా.పూర్ణబిందు, హేమ, కృష్ణకుమారి, పంచాయితీ కార్యదర్శి రాహుల్ సత్యానందరెడ్డి, సచివాలయ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓట్ల చోరీకి పాల్పడిన బీజేపీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో గుణపాఠం చెబుతాం

- కోటి సంతకాల సేకరణతో గ్రామ గ్రామాన జన సమీకరణ
- కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలి
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కంకిపాటి వీరన్నపడాల్

విశాలాంధ్ర-చింతపల్లి : కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వానికి రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పేందుకు కాంగ్రెస్ పార్టీ సమాయత్త మైందని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కంకిపాటి వీరన్నపడాల్ (బాబులు) అన్నారు.శు క్రవారం చింతపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యా లయం వద్ద ఆ పార్టీ అల్లూరి జిల్లా ఉపాధ్యక్షుడు సాగిన కృష్ణపడాల్, కార్యదర్శి లకే వెంకట రమణ, మండల పార్టీ అధ్యక్షుడు రామచంద్ర రావుతో కలిసి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున కర్గే, అధినేత రాహుల్ గాంధీ, రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల పిలుపుమేరకు నిర్వహించి తలపెట్టిన కోటి సంతకాల సేకరణ ఉద్యమానికి, కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా "ఓట్ చోర్ గద్దె చోడ్"అనే నినాదంతో అల్లూరి జిల్లా అధ్యక్షుడు శతక బుల్లిబాబు ఆదేశాల మేరకు చింతపల్లి లో శు క్రవారం కోటి సంతకాల సేకరణను ప్రారంభించడం జరిగిందన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇస్తూ, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా ప్రజల ఓట్లను దోచుకుని, మూడవసారి బిజెపి ప్రభుత్వం గద్దెనెక్కిందని విమర్శించారు. ఓటర్ల జాబితాలో అనేక అవకతవకలకు పాల్పడి, లేని ఓట్లను ఉన్నవాటిగా చూపించి, భారతీయ జనతా పార్టీ ఓట్ల చోరీకి పాల్పడిందన్నారు. దీనివలన నిజమైన ఓటర్ లకు తమ ఓటు హక్కు వినియోగించుకునే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరు దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరు తమ ఓటు ను హక్కుగా పొందాలనేది కాంగ్రెస్ పార్టీ నినాదమన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం పారదర్శకంగా, ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇటువంటి పలు డిమాండ్లను కేంద్ర ఎన్నికల కమిషన్ ముందు పెడు తున్నా మన్నారు. అదే క్రమంలో ఈ కోటి సంతకాల సేకరణను కూడా ఎన్నికల కమిషన్ కు పంపేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ఫోటోలతో కూడిన స్పష్టమైన ఓటర్ల జాబితా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్య క్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం పాల్పడుతున్న అనేక అవకతవకలను ప్రజలకు వివరిస్తూ కోటి సంతకాల సేకరణ చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

సెప్టెంబర్ 15న ప్రారంభించడం జరిగిందని, అప్పటినుంచి గ్రామ గ్రామాన, గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీ వరకు ఈ కార్యక్రమం జరుగు తుందన్నారు. ఈ సంతకాల సేకరణ ముగింపు అనంతరం ఈ నెల 23న కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయానికి కోటి సంతకాల సేకరణ ప్రతులను పంపనున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వస్తు సేవల పన్ను మీద జీఎస్టీ నీ తగ్గించినట్లు ప్రచారం చేసుకుంటున్నప్పటికీ, వాస్తవ పరిస్థితుల్లో నమ్మశక్యంగా లేదన్నారు. ఈ సమావేశంలో పీసా కమిటీ నాయకులు ఎం రామారావు, గెమ్మెలి అప్పల స్వామి, గెమ్మెలి భీమన్న, కాంగ్రెస్ పార్టీ ఎస్ టి సెల్ నాయకులు వంతల గోపినాథ్, నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొర్ర మోహన్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొర్ర నాగేశ్వరావు, నూకరాజు, రాంబాబు, గెమ్మెలి సుబ్బారావు, వంతల రాంబాబు, గెమ్మెలి ధనార్జన్ తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులను సద్వినియోగపరచుకోండి

ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ

విశాలాంధ్ర-సీతంపేట : మండలం స్థానిక సామాజిక భవనంలో శుక్రవారం స్మార్ట్ రేషన్ కార్డులను పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ జరిపారు. స్మార్ట్ రేషన్ కార్డులను సద్విని యోపరుచుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పడాల భూదేవి, తాసిల్దార్ శ్రీ కన్య, టిడిపి మండల అధ్యక్షుడు సవర తోట ముఖలింగం, ఏఎంసీ చైర్మన్ బిడ్డక సంధ్యారాణి, ఇమరక పవన్, జిసిసి మేనేజర్ దాసరి కృష్ణ, ట్రైబల్ అడ్వైజరీ కమిటీ మెంబర్ సవర. మాలయ్య, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్ను వసూళ్లలో జాప్యం చేస్తే చర్యలు తప్పదు

జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : గిరిజన గ్రామాల్లో మౌలిక సౌకర్యాల కల్పన పై దృష్టి సారించి ఇంటి పన్నుల వసులును వేగవంతం చేయాలని జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ అధికారు లతో ఆయన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇంటి పన్ను వసూలలో జాప్యం చేస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గిరిజన గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు ఉంటాయని అన్నారు. పంచాయతీల పరిధి గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు, పేసా కమిటీల సమన్వయంతో ముందుకెళ్లాలని ఆయన సూచించారు. అనంతరం ఎంపీపీ ఈశ్వరి, మండల ప్రాదేశిక సభ్యులతో కలిసి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రజా ప్రయోగార్థం నిర్మించిన మరుగుదొడ్లను ఆయన ప్రారంభించారు. రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ సుబ్బారావు, ఎంపీడీవో ప్రేమ్ సాగర్, ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రమాదాలకు కేంద్ర బిందువుగా గ్రీన్ నేషనల్ హైవే మలుపులు

-హనుమాన్ కూడలి, శిరిడి సాయి మందిర సమీపాన ప్రమాదభరితంగా మలుపులు
- కానరాని స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు
- పర్యవేక్షణ లోపం కారణంగానే ఇటువంటి పరిస్థితులు అంటున్న స్థానికులు

విశాలాంధ్ర-చింతపల్లి : గ్రీన్ నేషనల్ హైవే రహదారి విస్తరణ పనులలో భాగంగా 516-ఇ నంబర్ హైవేగా రాజమండ్రి నుండి అల్లూరి జిల్లా మీదుగా విజయనగరం వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి విస్తరణ నిర్మాణ పనులు దాదాపు పూర్తి దశకు చేరుకున్నాయి. ఈ క్రమంలో చింతపల్లి పరిసర ప్రాంతాల్లో నిర్మించిన రహదారి విస్తరణ పనులలోని వివిధ మలుపులు, మలుపులుగానే ఉండటం వల్ల ప్రమాదాల సంఖ్య పెరుగుతోంది. ఈ మలుపుల వలన ఎదురుగా వచ్చే వాహనాలు కనబడకపోవడంతో పాటు, వాహనదారులు అతి వేగాన్ని ప్రదర్శించడం వలన ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.ఇప్పటివరకు ద్విచక్ర వాహనాలు మాత్రమే ప్రమాదాలకు గురయ్యాయి. అదృష్టవశాత్తూ వాహన చోదకులు (డ్రైవర్లు) స్వల్ప గాయాలతో బయటపడ్డారు. అయితే ఈ మార్గంలో ట్రాఫిక్ పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్తులో పెద్ద ప్రమాదాలు సంభవించే అవకాశం లేకపోలేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని హనుమాన్ కూడలి వద్ద రహదారిని మరింత విస్తరించవలసి ఉన్నప్పటికీ నిర్వాహకులు ఆ విధంగా చేయకపోవడంతో గతంలోనే కారు ప్రమాదం చోటు చేసుకున్న విషయం ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాల్సి ఉంది. అదే క్రమంలో అతివేగంతో ప్రయాణిస్తూ ఎంతో మది యువకులు ప్రమాదాల బారిన పడిన సంఘటనలు లేకపోలేదు. ఇటువంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సంబంధిత శాఖ ఉన్నత అధికారులు వెంటనే స్పందించి, ప్రమాదకర మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ప్రజల భద్రత కోసం మరిన్ని చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంతీయులు విజ్ఞప్తి చేశారు.

అల్లూరి జిల్లా వైద్యాధికారిగా బాధ్యతలు : డాక్టర్ కృష్ణమూర్తినాయక్

విశాలాంధ్ర-పాడేరు : ఇటీవల పదోన్నతి పొంది బదిలీపై వచ్చిన డాక్టర్ కృష్ణమూర్తి నాయక్ శుక్రవారం అల్లూరి జిల్లా వైద్య అధికారిగా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24 గంటలు గిరిజన ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న వైద్యాధికారులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు మర్యాద పూర్వకంగా మెలిగి సకాలంలో చికిత్సలు అందించాలన్నారు. ఒక గిరిజన బిడ్డగా గిరిజన ప్రాంతంలో మెరుగైన వైద్య సేవలు అందరి అందించడానికి నావంతు కృషి చేస్తానని, క్షేత్రస్థాయి సిబ్బందితోపాటు వైద్యాధికారులు సహకరించాలని అల్లూరి జిల్లా వైద్య అబ్బుగా నిలవడానికి వైద్యాధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది గ్రామ స్థాయిలో ప్రజలకు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య పరంగా అన్ని సేవలు అందించాలని అన్నారు. పని విధానంలో అలసత్వం వహిస్తే ఎవరిని ఉపేక్షించబోమని అన్నారు. అంతకుముందు కార్యాలయ సిబ్బంది పూల బొక్కే ఇచ్చి ఘన స్వాగతం పలకరు.అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ కార్యాక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా కంటి చికిత్సల విభాగం ప్రోగ్రామ్ అధికారి డా.టి.విశ్వేశ్వరరావు నాయుడు, అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పాడేరు డా.టి. ఎన్.ప్రతాప్, జిల్లా కుష్టు, ఎయిడ్స్, జిల్లా క్షయ అధికారి డాక్టర్ ఎం కిరణ్ కుమార్, పి.ఓ డి.టి.టి. డా.భారతి, వైద్యాధికారులు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పదు

జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : గ్రామ సచివాలయ సిబ్బంది విధి నిర్వహణ పట్ల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పదని జిల్లా పంచాయతీ రాజ్ అధికారి చంద్రశేఖర్ హెచ్చరించారు మండల కేంద్రంలో శుక్రవారం సందర్శించి వీధి కాలువలు, గ్రావిటీ పథకంతోపాటు గ్రామంలోని సమస్యలపై గ్రామస్తులను అడిగి తెలుసుకుని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రావిటీ వీధిదీపాలు మరమ్మతు గురైతే ఎప్పటికప్పుడు మరమ్మత్తు చేసి వినియోగంలో తీసుకోవాలని పంచాయతీ అధికరణలకు ఆదేశించారు పంచాయతీ కార్యదర్శితో పాటు సచివాలయ సిబ్బంది ఇప్పటికప్పుడు గ్రామంలో సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు విధి నిర్వహణపట్ల నిర్లక్ష్యం చేస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పదని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గౌతమి, టిడిపి మాజీ అధ్యక్షుడు టి.సుబ్బారావు ఎంపీటీసీ ఎం.గీత, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి స్వామి, నాయకులు ఎం సింహాద్రి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండండి

డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఎస్ఐ అవగాహన

విశాలాంధ్ర-చింతపల్లి : మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలపట్ల విద్యార్థిని, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శు క్రవారం మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలు, మహిళల అక్రమ రవాణా, గంజాయి సాగు, క్రయవిక్రయాలు, సేవించడం తదితర వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇటువంటి వన్నీ చట్టరీత్యా నేరమని, దుర్వ్యసనా లకు విద్యార్థులు దూరంగా ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మినుముల శ్రీనివాస పాత్రుడు, డాక్టర్ వి.రమణ, డాక్టర్ డి.కెజియాలతోపాటు ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమంగా బాణసంచా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు : ఎమ్మార్వో

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : అక్రమంగా బాణసంచా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎమ్మార్వో ఎన్.శేఖర్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అనుమతులు లేకుండా బాణసంచా దుకాణాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. దీపావళి పండుగ సందర్భంగా ప్రజలు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. దుకాణదారులు తప్పనిసరిగా ఇసుక, నీటి బకెట్లు, అగ్నిమాపక పరికరాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. బాణసంచా నిల్వ ప్రదేశాలు సురక్షితంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ప్రజలు కూడా టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, పిల్లలను పెద్దల పర్యవేక్షణలో ఉంచాలని సూచించారు. శానిటైజర్ వాడిన వెంటనే టపాసులు కాల్చరాదని, నైలాన్ దుస్తులు కాకుండా కాటన్ బట్టలు మాత్రమే ధరించాలని సూచించారు.అప్రమత్తతతోనే సురక్షిత, ఆనందకర దీపావళి జరుపుకోవాలని ఆయన ప్రజలను కోరారు.

హైవే బాధితుల సమస్య పరిష్కరించాకే హైవే పనులు చేపట్టాలి!

లేదంటే ఉద్యమం చేస్తాం!

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలు సమస్యలపై అధికారులు దృష్టికి తీసుకెళ్లిన పాడేరు ఎమ్మెల్యే

విశాలాంధ్ర-జిమాడుగుల : ఎన్‌హెచ్ 516ఇ జాతీయ రహదారి విస్తరణలో బాగంగా కాపీ తోటలు మరియు పంట భూములు కోల్పోతున్న రైతులకు పూర్తిగా నష్టపరిహారం చెల్లించకే రోడ్డు పనులు చేపట్టాలని ఈరోజు పాడేరు ఐటీడీఏలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాడేరు శాసన సభ్యులు వైసీపీ అల్లూరి జిల్లా అధ్యక్షులు లిమత్స్యరాస విశ్వేశ్వర రాజులి తో పాటు బాధితులు పెద్ద సంఖ్యలో హాజరై ఐటిడిఏ పిఓ ఇంచార్జీ సబ్ కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ గారికి వినతిపత్రం అందజేశారు,బి లివిశ్వేశ్వర రాజు లి అధికారులతో మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటు దాని ఆధారంగానే ఆధారపడి సహజీవనం ఉంటూ కాపీ తోటలు మరియు పంట భూములు రోడ్డు విస్తీర్ణంలో నష్టపోతున్న జీ.కే.వీధి మండలం. పెదవలస, రంపుల చాపరాతిపాలెం, మరియు జి.మాడుగుల మండలం వంజారి పంచాయితీ, వంజరి, ములకాయ పుట్టు, గెమ్మెలి పంచాయతీ వరిగెలపాలెం, కడగడ్డ, గ్రామాలకు చెందిన సుమారు 150 కుటుంబాలు నష్టపోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించకుండా రోడ్డు నిర్మాణాలు చేపడుతున్నారు, కావున అధికారులు తక్షణమే ప్రత్యేక చొరవ తీసుకొని బాధితులకు న్యాయం జరిపి రోడ్డు పనులు ప్రారంభించాలని కోరారు.లేని పక్షాన న్యాయం జరిగేంతవరకు పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని తెలిపారు..బిఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు బాధితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజలు కోసమే ప్రజాదర్బార్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : ప్రజా సమస్యలు తెలుసుకుని ఆ సమస్యలు పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి అన్నారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయం గుమ్మలక్ష్మీపురంలో ప్రజా దర్బార్ నిర్వహించడం జరిగింది. ఈ ప్రజాదర్బార్‌కు నియోజక వర్గంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు వచ్చి మంచినీటి, రోడ్డు సౌకర్యం తదితర సమస్యలు తెలుపుతూ వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. సమస్యలు విన్న ఎమ్మెల్యే సమస్యల గురించి సంబంధిత అధికారులకు తెలియజేస్తూ సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.

నకిలీ మద్యం గుర్తించేందుకు అందుబాటులోకి 'ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్'

- వినియోగదారులకు ఎంతో ఉపయోగం
- ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ కూర్మరావు

విశాలాంధ్ర-చింతపల్లి : నకిలీ మద్యం వలన ప్రజారోగ్యం ప్రమాదంలో పడే పరిస్థితిని నివారించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ జె. కూర్మరావు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మద్యం నాణ్యతను నిర్ధారించేందుకు, నకిలీ మద్యం వినియోగాన్ని అడ్డుకునేందుకు ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ను ప్రవేశపెట్టిందన్నారు. ఈ యాప్ వినియోగం ద్వారా మద్యం వినియోగదారులు తాము కొనుగోలు చేసే మద్యం బాటిల్ అసలైనదా, నకిలీదా, అనే విషయాన్ని సులభంగా తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. బ్రాండ్ వివరాలు, తయారీ స్థలం, సరఫరా చేసిన వేదిక, బ్యాచ్ నంబర్ వంటి కీలక సమాచారాన్ని కూడా తెలుసుకోవచ్చన్నారు. యాప్ ఉపయోగించే విధానం గూగుల్ ప్లే స్టోర్ లోకి వెళ్లి ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ను డౌన్లోడ్ చేసి, యాప్ ఓపెన్ చేసిన తరువాత రెండు విభాగాలు కనిపిస్తాయన్నారు. వాటిలో ఒకటి వినియోగదారుల సౌకర్యార్థం మరొకటి మద్యం దుకాణాల నిర్వాహకుల కొరకన్నారు. వినియోగదారులు తమకు అవసరమైన విభాగాన్ని ఎంపిక చేసుకోవాలన్నారు. మద్యం బాటిల్ పై ఉన్న క్యూ ఆర్ కోడ్ ను యాప్ ద్వారా స్కాన్ చేయాలని, స్కాన్ చేసిన వెంటనే మద్యం బ్రాండ్ పేరు, తయారీ, స్థలం, బ్యాచ్ నంబర్ తరలింపు వివరాలు వంటి సమాచారం వినియోగదారుడి మొబైల్‌లో ప్రదర్శించబడు తుందన్నారు. నకిలీ మద్యం లేవనెత్తే ప్రయత్నాలను అడ్డుకునే చర్యలు క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసినప్పుడు ఎలాంటి సమాచారం లేకపోతే అది నకిలీ మద్యం అయి ఉండవచ్చని గుర్తించవచ్చన్నారు. ఈయాప్ ద్వారా వచ్చిన డేటాను జిల్లా స్థాయి అధికారులు, రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి పర్యవేక్షిస్తూ నిఘా పెట్టడం జరుగుతుందని, తద్వారా నకిలీ మద్యం సరఫరా చేసే ముఠాలను సులభంగా గుర్తించి, కఠిన చర్యలు తీసుకోవచ్చన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలపై ఉన్నతాధికారులు హెచ్చరికలు జారీ చేశారన్నారు. నకిలీ మద్యం లేదా ఎక్సైజ్ శాఖపై అసంబంధితమైన సమాచారం సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలకు లోనవుతారని పేర్కొన్నారు. ప్రజల్లో అపోహలు పెరగకుండా, నిజమైన సమాచారం మాత్రమే పంచుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఎవరైనా నకిలీ మద్యం గుర్తించినట్లయితే లేదా అనుమానాస్పదమైన పరిస్థితిని చూశారంటే, వెంటనే సమీప ఎక్సైజ్ అధికారులను సంప్రదించాలని, అదే క్రమంలో ఎక్సైజ్ సురక్ష యాప్ ను వినియోగించి తమ ఆరోగ్యం, భద్రతలను ప్రతిఒక్కరూ పరిరక్షించుకోవాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

గిరిజన విద్యార్థుల మరణాలు ప్రభుత్వ హత్యలే...

- మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ
- బాధిత కుటుంబాలకు 25 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలి
- విద్యార్థులందరికీ స్క్రీనింగ్ టెస్టు చేయాలి

విశాలాంధ్ర-కురుపాం : గిరిజన విద్యార్థులు వరుస మరణాలు రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా జరిగిన హత్యలే అని శాసన మండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలం లోని గుమ్మిడి గూడ పంచాయతీ దండుసూర లో ఇటీవల మరణించిన తోయక అంజలి, కల్పన కుటుంబాలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఇటీవల మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విశాఖలో ప్రకటించిన ఒక్కో విద్యార్థినికి ఐదు లక్షల చెప్పున ఆర్థిక సహాయం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం దోరణి వీడి ప్రజా సంక్షేమం, ఆరోగ్యం పట్ల చిత్తశు ద్ధితో పనిచేయాలని సూచించారు.విద్యార్థులు మరణాలు ప్రభుత్వ హత్యలే అని అన్నారు స్వతంత్రం వచ్చాక ఇలాంటి నిర్లక్ష్యమైన ప్రభుత్వాన్నే నేను చూడలేదని బొత్స వ్యాఖ్యానించారు. వందల మంది ఆసుపత్రిపాల అయిన ఇంతవరకు మిగిలిన విద్యార్థులకు స్క్రీనింగ్ టెస్ట్‌లు పూర్తిచేసే తల్లిదండ్రులకు భరోసా ఇవ్వలేదన్నారు. మాటలు చెప్పే ప్రభుత్వం నుండి బాధ్యులైన గిరిజనశాఖ మంత్రిగాని, విద్యాశాఖ మంత్రిగాని ఎందుకు విద్యార్థుల కుటుంబాలను పరామర్శించలేక పోయారని కనీస బాధ్యతను మర్చిపోయారని ఎద్దేవా చేశారు. ఇప్పటికీ గురుకుల పాఠశాలను తెరవలేకపోయారని తల్లిదండ్రులకు భరోసా ఇవ్వలేకపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపముఖ్యమంత్రులు పుష్ప శ్రీవాణి, రాజన్నదొర, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీను, మాజీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

అవకతవకలకు ఆస్కారం లేదు

స్మార్ట్ ప్రభుత్వం... స్మార్ట్ కార్డ్ : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనలు విధానాలు ప్రజలకు ఎంతగానో దోహదపడతాయని ముఖ్యంగా ఎక్కడా కూడా అవకతవకలు రేషన్ అక్రమాలకు తావు లేకుండా స్మార్ట్ ప్రభుత్వం స్మార్ట్ కార్డు విధానాన్ని ప్రవేశపెట్టడం హర్షించదగ్గ విషయమని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. మండలంలోని నర్సిపురం గ్రామంలో శుక్రవారం రేషన్ లబ్ధిదారులకు స్మార్ట్ కార్డ్ పంపిణీ చేశారు. ఈ ప్రక్రియ మూలంగా ఎక్కడా కూడా రేషన్లో అక్రమాలు జరగవని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విధానం మూలంగా కార్డుదారుడు రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ తీసుకోవచ్చని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో రేషన్ బియ్యాన్ని ఇతర దేశాలకు తరలించి రేషన్ మాఫియా చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వ హయాంలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు పారదర్శకంగా సక్రమంగా అందుతున్నాయని ప్రజలు కూడా విషయాన్ని గుర్తించాలన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గొట్టాపు గౌరీ తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు గొట్టాపు వెంకటరమణ, గ్రామ ఎంపిటిసి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

జడ్జిపై దాడికి ఎమ్మార్పీఎస్ నిరసన

విశాలాంధ్ర-కూనవరం : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయ్ పైన జరిగిన దాడిని కూనవరం లో ఎంఆర్పిఎస్ నాయకులు ఖండించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు కార్యకర్తలు నిరసన తెలుపుతూ ర్యాలీగా వెళ్లి గవాయి పై జరిగిన దాడికి కారణమైన వారికి చట్టపరంగా శిక్ష పడాలని తాసిల్దార్ కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గద్దం వెంకటేశ్వరరావు మోదుగు వెంకన్న బాబు బింగి విష్ణు గద్దం బాబురావు మారపాక శీను గద్దం సుధాకర్ దుర్గారావు గద్దల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించిన సర్పంచ్

విశాలాంధ్ర-జి.మాడుగుల : జి.మాడుగుల మండలం, పాలమామిడి గ్రామపంచాయతీ, కొక్కిరపల్లి గ్రామంలో గిరిజన సంక్షేమ శాఖ నిధులు 12 లక్షల రూపాయలతో మంజూరు చేసినటువంటి అంగన్వాడి భవనం ప్రారంభించిన జి మాడుగుల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు సురబంగి రామకృష్ణ, ఈ బిల్డింగును అనేక సందర్భాలలో, జిల్లా కలెక్టర్ దృష్టికి, ఐటిడిఏ పీవో దృష్టికి, స్థానిక సర్పంచ్ బిల్డింగ్ సమస్యను తీసుకొని వెళ్లడం ద్వారా, మంజూరయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ జిమాడుగుల జడ్పిటిసి, మత్స్య రస వెంకటలక్ష్మి మేడం పాల్గొనడం జరిగింది. స్థానిక ఐసిడిఎస్సి సి.డి.పిఓ, సిహెచ్ బాలమణి, సూపర్వైజర్, కే ఉమా, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, విజయ్‌కుమార్, వైస్ సర్పంచ్, కే రామస్వామి, వార్డ్ మెంబర్, పీ మచ్చ రాజు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, మైనారిటీ అధ్యక్షులు, పాంగి ఆంధ్ర అయ్యగారు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, యువజన నాయకుడు, ఎస్ ప్రశాంత్, అంగన్వాడి టీచర్స్, పీసా, ఉపాధ్యక్షుడు, వి.కృపారావు, పి.బాబ్జి, వి.శరత్, వి.చిన్నబ్బాయి పాల్గొన్నారు.

ఎటపాకలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమం

విశాలాంధ్ర-ఎటపాక : శుక్రవారం మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి "అంతర్జాతీయ బాలిక దినోత్సవ" కార్యక్రమం ఎంపిడివో మీటింగ్ హాల్ నందు నిర్వహించారు. కార్యక్రమానికి ఐసిడిఎస్-సిడిపిఓ అరుణ అధ్యక్షత వహించారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 11న అంతర్జాతీయ బాలిక దినోత్సవం జరుపుకుంటాం అని బాలికల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, భద్రత, సమానత్వం శక్తివంతమైన భవిష్యత్తు అందించడం దీని వెనక ఉన్న ఉద్దేశ్యం అని అన్నారు. బాలికలలో పోటీతత్వాన్ని అలాగే సమాజంలో జరిగే అంశాల పైన అవగాహన కల్పించే విధంగా అక్టోబర్ 11వ తేదీ వ్యాసరచన, ఉపన్యాసం, ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన బాలికలకు సదరు పాఠశాల ఉపాధ్యాయుల, ఎటపాక డిప్యూటీ ఎంపీడీవో చేతులమీదుగా బహుమతులు అందజేశారు. బాలికల అభివృద్ధే లక్ష్యంగా అందరూ కృషి చెయ్యాలని బాల్య వివాహాలు నిర్మూలించాలని, బాలికలపై వివక్ష తుడిచిపెట్టా లని, వారికి సురక్షితమైన వాతావరం కల్పించి వారి కలలను నెరవేర్చుకునే అవకాశాలివ్వాలని కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ సిబ్బంది సంకల్పించారు.

పత్రికా ప్రతినిధిపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తులపై ఎస్పీకి ఫిర్యాదు

విశాలాంధ్ర-పాడేరు : పత్రికా ప్రతినిధి జర్రా ప్రసాద్‌తో పాటు సమాజంలో గౌరవంగా బ్రతికే సాగిన శ్రీరాములు, సాగిన భద్రం పై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం గొందిపాకలు పంచాయితి చిక్కుడు బట్టి గ్రామానికి చెందిన సాగిన వెంకటరమణ, చింతపల్లి మండలం లోతుగెడ్డ పంచాయితి లింగాల గుడి గ్రామానికి చెందిన వంతల రాజారావుతో పాటు 6304772340, 9347642044 ఫోన్ నంబర్ గల వ్యక్తులపై అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పి అమిత్ బర్దర్ కు పిర్యాదు చేయడం జరిగిందని బాధితులు తెలిపారు. శుక్రవారం వారు స్థానిక పాత్రికేయులతో మాట్లాడుతూ గొంది పాకలు పంచాయితి చిక్కుడు బట్టి గ్రామానికి చెందిన సాగిన వెంకట రమణ తన భార్య అయిన జయ మధురి ని మూడేళ్ళ క్రితం పుట్టింటికి పంపించి వేసి అప్పటి నుండి భార్యతో దూరంగా ఉంటున్నాడని అన్నారు. ఆరు నెలల క్రితం సాగిన వెంకట రమణ మరో అమ్మాయిని పెళ్లి చేసుకోబోతున్నాడని తెలుసుకున్న జయ మాధురి చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసి, తమ సహాయం కోరిందని, దానితో తాము బాధిత మహిళ పక్షాన నిలబడ్డామని, తాము బాధిత మహిళ పక్షాన నిలబడంతో అతని మరో పెళ్లి ప్రయత్నం చెడిపోయిందని అన్నారు. ఇటీవల ఇరువర్గాలు వస్తే జయ మాధురి కేసు విషయం తేల్చుదామని చెప్పిన పోలీస్ శాఖ వారి సూచన మేరకు తాము ఇరు వర్గాలకు సమాచారం అందించేందుకు వారి వద్దకు వెళ్లడం జరిగిందని అన్నారు. ఐతే తమ వలనే తన రెండవ పెళ్లి చెడిపోయిందని భావించిన సాగిన వెంకట రమణ తమ పై కక్ష గట్టి తాము అతని ఇంటికి వెళ్ళిన సమయంలో మంచివాడిగా నటించి, తమకు తెలియకుండా తమ ఫోటోలు తీసి, వాటి ఆదరంతో చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో తమపై తప్పుడు పిర్యాదు చేశాడని అన్నారు. అంతే గాక తమ పరువును మరింత దిగజార్చాలనే దురుద్దేశంతో కొంతమంది వ్యక్తులతో కలిసి సోషల్ మీడియాలో తనపై దుష్ప్రచారం చేశారని అన్నారు. ఈ విషయమై అల్లూరి జిల్లా ఎస్పీకి పిర్యాదుచేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరామని అన్నారు. కాగా తాము గ్రామంలో అడుగు పెట్టిన నాటి నుండి తిరుగు ప్రయాణం అయ్యే వరకు జరిగిన సంఘటనలు అన్నీ ఆడియో రికార్డ్ చేశామని, రేపు జరగనున్న కేసు సమయంలో ఆడియోను పోలీస్ వారికి అందించి సహకరిస్తామని తెలిపారు. అంతే గాక వాస్తవాలు తెలుసుకోకుండా సోషల్ మీడియాలో సమాచారాన్ని ఫార్వడ్ చేసిన వ్యక్తులపైన పరువు నష్టం దావా వేయనున్నట్లు తెలిపారు.

పోషణ మహా కార్యక్రమం గర్భిణీలు, బాలింతలు, శిశువులు, చిన్నారులకు వరం

ఎంపీపీ అనూష దేవి జడ్పిటిసి బాలయ్య సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు పుష్పలత

విశాలాంధ్ర-చింతపల్లి : పోషణ మహా కార్యక్రమం గర్భిణీలు, బాలింతలు, శిశువులు, చిన్నారులతో పాటు ప్రతి ఒక్కరికి ఆరోగ్య దాయకమని ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి బాలయ్య, సర్పంచ్ల ఫోరం అధ్యక్షురాలు దురియా పుష్పలత అన్నారు. స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో పోషణ మహా కార్యక్రమం సిడిపిఓ శ్రీదేవి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషణ మహా కార్యక్రమంలో భాగంగా గర్భవతులు, బాలింతలు, శిశు వులు, చిన్నారులు ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. అదే క్రమంలో మారుతున్న ఆహారపు అలవాట్ల వలన సంభవించే అనేక రుగ్మతల నుంచి తమను తాము రక్షించుకునేందుకు ఉప్పు, చక్కెర, నూనెలను ఆహార పదార్థాలలో తక్కువగా వినియోగించుకోవాలని సిడిపిఓ శ్రీదేవి సూచించారు. పాత తరపు అలవాట్లను చేసుకోవాలని ప్రతిరోజు ఆకుకూరలు కాయగూరలతో పాటు చిరుధాన్యాలను ఆహార పదార్థాలుగా తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ అక్టోబర్ 11 బాలిక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో బాలికలకు పోటీలు నిర్వహించడం జరిగింది. ఆ పోటీల్లో విజేతలకు ఎంపీపీ గారు జెడ్పిటిసి గారి సర్పంచుల చేతుల మీదుగా మీదుగా విద్యార్థులు ఆంగ్ల విద్యను సులభంగా నేర్చుకొనుటకు వీలుగా ఇంగ్లీష్ టు తెలుగు డిక్షనరీ ని విజేతలకు అందజేయడం జరిగింది అదేవిధంగా పదిమంది గర్భవతులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌడుపల్లి, కిటుముల, బలపం తాజంగి సర్పంచ్లు లలిత రమణమ్మ, రమేష్ నాయుడు, వంతల మహేశ్వరి, మండల కో ఆప్షన్స్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు జి సౌజన్య, గౌరీ, జై భారతి, లక్ష్మి ,తులసి, అంగన్వాడీ కార్యకర్తలు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

సిమెంటు రహదారి నిర్మాణ పనులను సద్వినియోగం చేసుకోండి

సిమెంటు రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎంపీపీ అనూష దేవి

విశాలాంధ్ర-చింతపల్లి : సిమెంటు రహదారి నిర్మాణ పనులను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కోరాబు అనూష దేవి అన్నారు.మండలంలోని తాజంగి పంచాయతీ పరిధిలోని వంతమామిడి గ్రామంలో తాజంగి సర్పంచ్ వంతల మహేశ్వరి, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, కూటమి పార్టీలకు చెందిన నాయకులు ఆంద్రాబు లక్ష్మణ్, పాంగి రాము లతో కలిసి 150 మీటర్ల సిమెంటు రహదారి నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన నిధులు నాలుగు లక్షల రూపాయలు వెచ్చించి 100 మీటర్ల సిమెంటు రహదారి నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అదే క్రమంలో పంచాయతీ నుండి రెండు లక్షల రూపాయల నిధులు వెచ్చించి మరో 50 మీటర్ల సిమెంటు రహదారి నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఈ సిమెంటు రహదారి నిర్మాణ పనులను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవి, పంచాయతీ వార్డు సభ్యుడు కిలో సదాశివ, వైసీపీ సీనియర్ నాయకుడు వంతల బాబురావు, సచివాలయ సిబ్బంది, అధిక సంఖ్యలో వంత మామిడి గ్రామస్తులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్ళతో జాగ్రత్త-అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-మారేడుమిల్లి : మారేడుమిల్లి మండలం, పూజారిపాకలు రబ్బర్ సొసైటీ ఆఫీసు వద్ద సెంటర్ ఫర్ ట్రైబల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ మరియు ఫౌండేషన్ ఫర్ ఎంఎస్ఎంయి క్లస్టర్స్ ఆధ్వర్యంలో ఎంఎస్ఎంయి క్లస్టర్స్ రిజిస్ట్రేషన్ సభ్యులకు సైబర్ సెక్యూరిటీ ట్రైనింగ్ వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా క్లస్టర్స్ సీనియర్ మేనేజర్ ఎం.వి.రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ క్రైమ్ పెరిగిపోయినందున కేసులు అత్యధికంగా నమోదు అయ్యాయి బ్యాంక్ యజమాని, లేదా పోలీసు అని ఓ.టి.పి చెప్పడం ద్వారా లేదా హాక్ చేసి అకౌంట్‌లో ఉన్నటువంటి డబ్బు వారికి జమవుతున్నాయి. అలాగే పోలీస్ వారికి పిర్యాదు చేసిన కూడా ఆధారాలు లేనందున ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎవరు ఆధార్ కార్డు, నంబర్ ఓటిపిలు చెప్పడం ద్వారా అనేక నష్టాలు జరుగుతున్నాయి అని సైబర్ సెక్యూరిటీ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా అమాయక గిరిజనులు,యువత మోసపోతున్నారని వివరించారు.ఎంఎస్ఎంయి క్లస్టర్స్ స్టేట్ కో ఆర్డినేటర్ షేక్ అబ్దుల్ ముజీబ్ రబ్బర్ రైతులు, బ్యాంక్ ఖాతా దారులు వాట్సప్ ద్వారా లింక్‌లు పెట్టికే ఓపెన్ చేస్తే ఖాతాలో ఉన్న డబ్బుకు మొత్తం హాక్ చేసి డబ్బులు ట్రాన్స్ఫర్ చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ కన్వీనర్ సి.టి.ఆర్ సంస్థ అధ్యక్షులు డా.రాజ్ కుమార్ రెడ్డి పల్లాల, కోఆర్డినేటర్ శ్యామ్ కుమార్, సెక్రటరీ కర్రి సన్యాసి రెడ్డి, రబ్బర్ ఇండస్ట్రీ డైరెక్టర్ కత్తుల రాంబాబు రెడ్డి, కత్తుల వెంకటలక్ష్మి మాజీ సర్పంచ్, మాజీ ఎం.పీ.టీ.సీ, గొర్లె అనిల్ కుమార్, గొర్లె మురళి మాజీ సర్పంచ్, కదలమొట్టిరెడ్డి, కదల నారాయణరెడ్డి, కె.విజయసాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాతావరణ మార్పులతో వరిలో చీడపీడల ఉధృతి

రైతులు అప్రమత్తంగా ఉండాలంటూ వ్యవసాయాధికారి సూచన

విశాలాంధ్ర-అడ్డతీగల : ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పగటిపూట అధిక ఉష్ణోగ్రతలు, సాయంత్రం వర్షపాతం, రాత్రిపూట మంచు పడటం వలన వరిలో చీడపీడలు విస్తరించే అవకాశం ఉందని మండల వ్యవసాయ అధికారి శ్రీ సిహెచ్. శివ శ్రీనివాస్ తెలిపారు. క్షేత్ర పర్యటనలో భాగంగా ఆయన మండలంలోని పలు గ్రామాల వరి పొలాలను పరిశీలించి, వివిధ రకాల పురుగులు మరియు తెగుళ్లను గుర్తించినట్లు తెలిపారు. రైతులకు తగిన నివారణ చర్యలపై సూచనలు కూడా అందించారు.కాండం తొలిచేపురుగు, ఉల్లి కోడు, సుడి దోమ వంటి పురుగులు కనిపించినట్లయితే ఎకరాకు 10 కిలోల చొప్పున కార్బో ఫ్యూరాన్ 3జి గుళికలను వాడాలని సూచించారు. ఎర్రనల్లిపురుగు ఉధృతి గమనిస్తే ప్రొఫెనోఫాస్ లేదా సల్ఫర్ మందులను పిచికారి చేయాలని సూచించారు. అదే విధంగా, మాగుడు తెగులును గమనించిన రైతులు పొలాల్లో కలుపు లేకుండా చూసుకోవడంతోపాటు హెక్సా కొనోజోల్ మందును లీటరు నీటికి రెండు మిల్లీలీటర్లు చొప్పున కలిపి పిచికారి చేయాలని వివరించారు. ఎండాకు తెగులు కేసుల్లో నత్రజని ఎరువుల వినియోగాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని సలహా ఇచ్చారు. రైతు సోదరులు పొలాల్లో ఈ చీడపీడలపై క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేసి, తగిన సస్యరక్షణ చర్యలను తీసుకోవాలని శ్రీ శివ శ్రీనివాస్ సూచించారు.

ఐసిడిఎస్ పిడి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహణ

విశాలాంధ్ర-పార్వతీపురం : ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ టి.కనకదుర్గ ఆధ్వర్యంలో విజయవాని చారిటబుల్ ఫౌండేషన్ సహకారంతో జిల్లాస్థాయి సిడిపిఓలు, సూపర్వైజర్లు, బిపిసిలు, మిషన్ వాత్సల్య స్టాఫ్, ఐసిడిఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఐసిడిఎస్ పిడి డాక్టర్ కనకదుర్గ మాట్లాడుతూ జిల్లాకలెక్టర్‌సూచనల మేరకుఅంగన్వాడి ముస్తాబు కార్యక్రమం త్వరలో ప్రారంభమవుతుందని తెలిపారు. అలాగే, గ్రోత్ మానిటరింగ్ అంశంపై వివరణాత్మకంగా చర్చిస్తూ జిల్లాలోని 10 ప్రాజెక్టులలో పిల్లల వృద్ధి పర్యవేక్షణ పనితీరు గురించి సమీక్షించారు. వెనుకబడిన ప్రాజెక్టుల సిడిపిఓలు, సూపర్వైజర్లకు మెరుగుదల కోసం సూచనలు అందించారు. అనంతరం, సూపర్వైజర్ల పనితీరు, అంగన్వాడీ సెంటర్ల పర్యవేక్షణ వివరాలను సమీక్ష చేశారు.విజయవాహిని ఫౌండేషన్ జిల్లా అధికారి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విసి ఎఫ్ ఆధ్వర్యంలో ఫీల్డ్ స్థాయిలో జరుగుతున్న కార్యకలాపాలను వివరించారు. ఎస్ఏఎం పిల్లలను గుర్తించి, ఎంఎఎం మరియు ఎస్ఎఎం పిల్లల సంఖ్యను తగ్గించడానికి ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. ఇక ప్రధానమంత్రి మాతృ సమృద్ధి యోజన కింద కొత్తగా లబ్ధిదారుల నమోదు ప్రక్రియపై సిడిపిఓలు మరియు సూపర్వైజర్ లాగిన్లలో అనుసరించాల్సిన విధానాలను జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ వివరించారు.తదుపరి మిషన్ వాత్సల్య వన్ స్టాప్ సెంటర్, తదితర కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.డిసిపిఓ సత్యనారాయణ మాట్లాడుతూ చైల్డ్ ప్రొటెక్షన్ కార్యక్రమాలు, విధివిధానాలపై వివరించారు.

లక్షా 99వేల 593 సుమోటో కులధృవీకరణ పత్రాలు జారీ

జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి



విశాలాంధ్ర-పార్వతీపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకముగా చేపట్టిన సుమోటో కుల ధృవపత్రముల జారీవిషయములో పార్వతీపురం మన్యంజిల్లాలోఅన్ని మండలములకు సంబధించి లక్షా 99వేల 593 కులధృవపత్రములు వార్డు, గ్రామ సచివాలయం పరిధిలో పూర్తిస్థాయి విచారణచేపట్టి జారీ చేసినట్లు కలెక్టర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. రాష్ట్రములోనే పార్వతీపురం మన్యం జిల్లా ఈధృవపత్రముల జారీ విషయములో నేడు అగ్రగామిగా నిలిచిందన్నారు. ఇందుకు సంబధించి సంబధిత అభ్యర్థులు సచివాలయ/రెవెన్యూ కార్యాలయమునకు వెళ్ళకుండా సుమోటో ధృవపత్రములు జారీ చేయదలచిన ప్రభుత్వ దృక్పదమును అమలుకు కృషిచేసిన పార్వతీపురం, పాలకొండ సబ్ కలెక్టర్లు, జిల్లాలోగల అందరు తహశీల్దార్లు, గ్రామ/వార్డు స్థాయి రెవెన్యూ అధికారులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్. ప్రభాకర రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

నూతన ఉపాధ్యాయులతో మండల విద్యాశాఖ అధికారుల సమావేశం

విశాలాంధ్ర-అనంతగిరి : 2025 మెగా డిఎస్సీలో ఎంపికైన నూతన అనంతగిరి మండలం అన్ని యాజ మాన్యాలు, అన్ని క్యాడర్ల ఉపాధ్యాయులతో అనంతగిరి మండలం విద్యాశాఖ అధికారి-1 శ్రీ కె బాలాజీ విద్యాశాఖ అధికారి-2 బి బి నాగేశ్వరరావు అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి-1 కె బాలాజీ మాట్లాడుతూ నూతన ఉపాధ్యాయులను శు భాకాంక్షలు తెలియజేస్తూ ఆదివాసి గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి, నిబద్ధత అంకితభావం కలిగి, చిత్తశుద్ధితో గౌరవ కలెక్టర్ గారి ఆదేశానుసారం కనీస అభ్యాసన స్థాయిలను మెరుగుపరచడానికి, ప్రజల భాగస్వామ్యంతో పాఠశాల అభివృద్ధికి మనసుపెట్టి విధులు నిర్వర్తించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి-2 నాగేశ్వరరావు నూతన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ భౌగోళికంగా అనంతగిరి మండలం అధిక విస్తీర్ణం కలిగిన మండలం. కొండలు, కోనలు, గుట్టలు దాటి విధులు నిర్వహించాల్సిన పరిస్థితి. కాబట్టి సంపూర్ణమైనటువంటి బాధ్యత కలిగి ఆన్లైన్ అటెండెన్స్ పాఠశాల పరిధిలోనే క్యాప్చర్ చేసుకొని గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఆర్సి సిబ్బంది ఎస్ అచ్చిబాబు బిఎస్ఎన్ పడాల్‌లి, కె.రఘు మరియు సిఆర్పిలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.